# తంబళ్లపల్లె కోర్టుకు హాజరైన జోగి సోదరులు.

తంబళ్లపల్లె ఫిబ్రవరి 16 ప్రభాతవార్త ః



ములకలచెరువు కల్తీ మద్యం కేసులో నిందితులుగా ఉన్న ఏ 32 మాజీ మంత్రి జోగి రమేష్ ఆయన సోదరుడు ఏ 33 జోగి రాము, ఏ 29 అల్లాబక్షు, ఏ 19 ఆన్సర్రాసు, ఏ 16 కిరీకంటి రవి, ఏ 14 బాలరాజు, ఏ6 మని మారన్, ఏ 5 రాజేష్, మొత్తం ఎనిమిది మంది నిందితులు సోమవారం తంబళ్లపల్లె జూనియర్ సివిల్ కోర్టులో విచారణ నిమిత్తం హాజరయ్యారు. అనంతరం కేసు వాయిదా పడడంతో జోగి సోదరులు మల్లయ్య కొండకు బయలుదేరారు. జోగి సోదరులను కలవడానికి తంబళ్లపల్లెకు చెందిన వైకాపా శ్రేణులు పెద్ద ఎత్తున కోర్టు వద్దకు హాజరయ్యారు. జోగి సోదరులు కూడా హాజరవుతున్న సందర్భంగా మొలకలచెరువు సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కోర్టు నుండి బయటకు వచ్చిన జోగి సోదరులకు వైకాపా నాయకులు పెద్ద ఎత్తున హర్షద్వానాలు ప్రకటించారు.


కడప-అన్నమయ్య

తెలుగు వారి దినపత్రిక

వార్త

మంగళవారం 17 ఫిబ్రవరి 2026


# మదనపల్లెలో భారీ అగ్నిప్రమాదం

మదనపల్లెక్రైమ్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త.

మదనపల్లె పట్టణంలో సోమవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. పట్టణంలోని శ్రీ అమృత ట్రేడర్స్ పవర్ లూమ్స్ స్పేర్ పార్ట్స్ దుకాణంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. దుకాణ యజమాని కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణముకు చెందిన రమణారెడ్డి నీరుగట్టువారిపల్లి రోడ్డు కాటాటిపల్లి రోడ్డు లో అమృత ట్రేడర్స్ దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. ఈ దుకాణంలో పవర్ లూమ్స్ కు సంబంధించిన మెటీరియల్స్ ను విక్రయం చేసేవాడు. శివరాత్రి పర్వదినం కావడంతో సోమవారం దుకాణంలో దీపాలను వెలిగించి తాళం వేసుకొని ఇంటికి వెళ్ళిపోయాడు. సాయంత్రం దుకాణం నుండి దట్టమైన పొగలు రావడాన్ని గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అప్పటికే దుకాణంలోని పవర్ లూమ్స్ స్పేర్ పార్ట్స్, ఇతర విలువైన యంత్ర సామగ్రి మంటల్లో పూర్తిగా కాలి బూడిదయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ. 10 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగి ఉండొచ్చని దుకాణ యజమాని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుకాణంలో వెలిగించిన దీపాల వలన లేదా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాయలసీమకే తలమానికం అనంతపురం గంగమ్మ జాతర..







లక్కిరెడ్డిపల్లి; ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

అమ్మలగన్న అమ్మ ఇంటి ఇల వేల్పు మా తల్లి కరుణించమ్మా.. బిడ్డలను కరుణించి కాపాడమ్మా... వర బడిన వారికి వడి నింపమ్మా తల్లి అంటూ వేసుకుంటూ గంగమ్మ తల్లికి భక్తులు అమ్మవారికి మహాశివరాత్రి పర్వదినాల పురస్కరించుకొని పతి ఏడాది లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామం గొల్లపల్లిలో చెల్లు వంశీయుల ఇంటిలో కొలువై ఉన్న గంగమ్మ అమ్మవారు గంగమ్మ జాతర రాయలసీమకే తల్లి మానికంగా పేర్కొనవచ్చు. కొన్ని వందల సంవత్సరాల చరిత్ర కలిగిన గంగమ్మ జాతర రాయలసీమ జిల్లాల్లోని ప్రత్యేకతను సంతరించుకోవడాన్ని నిదర్శనంగా చెప్పవచ్చు. బ్రిటిష్ హయాంలోని జాతరకు వేల సంఖ్యలో ప్రజలు వచ్చేవారు. దీనిని దృష్టిలో ఉంచుకొని అప్పట్లోనే భారీ బందోబస్తును ఏర్పాటు చేసి వారిని కడపలో పొందుపరిచారు. చారిత్రక నేపథ్యంలోనే గంగమ్మ జాతర ప్రసిద్ధి చెందింది. ప్రతి ఏడాది మహాశివరాత్రి పండగ ముగిసిన రోజునే జాతరను ఘనంగా నిర్వహిస్తుంటారు. జాతర జిల్లా నుండి కాకుండా రాయలసీమలో జిల్లాలోని అనంతపురం, కర్నూలు, చిత్తూరు, నెల్లూరు, ఇతర జిల్లాల నుండి కూడా పెద్ద ఎత్తున భక్తులకు విచ్చేస్తుంటారు. మండల పరిధిలోని చౌటపల్లి గ్రామం గొల్లపల్లి కొలువైన గంగమ్మ అదే మండలం గ్రామం పుట్టినిల్లుగా పూర్వీకులు చెప్తుంటారు. అదే రోజు రాత్రి గంగమును ఊరేగింపుగా పది కిలోమీటర్ల దూరంలో అనంతపురం గ్రామంలోని ఆలయానికి తీసుకువస్తారు. గంగమ్మ రాకతో అనంతపురం గ్రామంలో సంబరాలు మొదలవుతాయి. భక్తులు నిండు తిరుణాల రోజున రాత్రి తెల్లవారే వరకు అమ్మవారికి పూజలు చేస్తుంటారు. మరుసటి రోజున మైలు తిరుణాల ఉదయం జాతరలో అమ్మవారిని అంగరంగ వైభవంగా ఊరేగిస్తారు. అదే రోజు రాత్రి గంగమ్మ తిరిగి చాగలగుట్టపల్లికి తిరిగి ప్రయాణం కావడంతో జాతర ముగుస్తుంది. పూజలు జాతరలో భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారికి మొక్కులు చెల్లింపు చెప్పుకోదగ్గ విషయం అమ్మవారి జాతరలో పలు పూజలు ఇవే జాతర మొదలైనప్పుడు నుంచి అమ్మవారికి మూడు రోజులపాటు నిర్వహిస్తారు. ప్రధానంగా కళ్ళు ఈడిగ సామాజిక వర్గానికి చెందిన వారు కళ్ళు తీసుకొచ్చి అమ్మవారికి శాంతి చేస్తారు. ఆలయం ముందున్న మండపం యొక్క ప్రత్యేకత ఎవరికైనా భక్తులకు కడుపునొప్పి వస్తే ఆ సత్రంలో పడితే కడుపున అమ్మవారిపై దృఢనమ్మకం అమరావతి ప్రత్యక్షతంగా సిద్దులు పూజలు నిర్వహించి బలపడిన భక్తులు ప్రసాదాన్ని పంచిపెడతారు.

## గంగమ్మ జాతర చరిత్రలోకి వెళితే..

రాయచోటి నియోజకవర్గంలోని లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామంలోని పూర్వం అనంతపురం నుండి బయలుదేరిన గంగిరెద్దులవాళ్ళ గోనె సంచుల నుండి బయలుదేరిన గంగమ్మదేవత పలు దేశాలు తిరిగి ప్రస్తుతం నెలకొన్న దేవాలయం వద్ద కొలువుతీరినది. ఒకానొక రోజు తిమ్మిరెడ్డి ఉత్తారెడ్డి (ప్యారంవాల్లు) అనే రైతు తన పొలమునకు కంచెకు కావాల్సిన కంప కొట్టి తొడుగులుగా వేసి ఎద్దులకు కట్టి లాగించుకొని పోవుటకు ప్రయత్నించినాడు. కానీ దేవత కొలువున్న చోట ఆ కంప తొడుగు కదలలేదు. రైతు సుమారు 7, 8 గాండ్ల ఎద్దులను బలమైన మోకులు కట్టి రాత్రి ప్రొద్దుపోయే వరకు మోకులు తెగేవరకు ప్రయత్నించి ఇండ్లకు చేరుకున్నారు. ఆ రాత్రికి ఆ రైతు తిమ్మిరెడ్డి ఉత్తరెడ్డికి స్వప్నమున శ్రీ గంగమ్మ తల్లి ప్రత్యక్షమై నేను అండీ అనంతపురం నుండి వచ్చి కంపతొడుగు క్రింద నెలకొని ఉన్నాను అని స్వప్నము నందు చెప్పియున్నది. నాకు పూజలు చేసి, దేవాలయము నిర్మించమని కోరినది. ఉదయం లేవగానే కుటింబీకులతో కలిసి కంప తొడుగు ఉన్న స్థావరమునకు పూజలు చేసి కొబ్బరి కాయ కొట్టి చిన్నపాటి కట్టెతో కంప తొడుగు తొలగించడం సులువుగా జరిగినది. అపుడు అమ్మవారు అక్కడ రాయి రూపంలో దర్శనమైనది. తదుపరి ఆయన దేవాలయము నిర్మించినారు. ఆనాటి నుండి ఈ గ్రామమును అనంతపురం గ్రామంగా పిలువబడుచున్నారు.

శ్రీ శ్రీ గంగమ్మ దేవత అక్కడి నుండి చాగలగుట్టపల్లె (కుర్నూతల) యందు పల్లు వాళ్ళ ఇంటియందు నెలకొని నాకు గొల్లపల్లె చెల్లోల్ల (యాదవులు) తో, పూజలు చేయించమని కోరి ఉన్నది. చెల్లు వంశీయులు అమ్మ మాకు సంతానం లేదు. మాకు సంతాన భాగ్యము కలిగించినచో మేము పూజలు చేసుకుంటామని పూజించగా వారికి అమ్మవారు సంతాన భాగ్యము కలిగించినది. ఆనాటి నుండి ఈ నాటివరకు చెల్లు కుటింబీకులతో పూజలు జరుగుచున్నవి. నాటి నుండి నేటి వరకు చాగలగుట్టపల్లె (కుర్నూతల) నుండి అమ్మవారు ఏడాదికి ఒకమారు బయలుదేరి శివరాత్రి మరుసటి రోజు పాల్గుణ శుద్ధ పాద్యమి నాడు శ్రీ అనంతపురం గంగమ్మ జాతర వైభవంగా జరుపబడుతున్నది. భక్తులు అమ్మవారికి మొక్కుల రూపంలో అమ్మవారికి ప్రీతి పాత్రమైన కండ్లు, కోరలు రంగులతో అలంకరించుకొన్న చాందినిబండ్లు, నీలంబండ్లు, కుంకుమ బండ్లు కట్టుకుని బోనం వండుకుని అమ్మవారి దర్శనం చేసుకుని కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం గంగమ్మ తల్లి అని భక్తులు చెప్పుకుంటూ ఉన్నారు.

## జాతరకు చేరుకోవడానికి మార్గాలు..

కడప చిత్తూరు జాతీయ రహదారిలోని రామాపురం సమీపంలో నుంచి చిత్తూరు పడమర వైపు జాతరకు చేరుకోవచ్చు లక్కిరెడ్డిపల్లి రాయచోటి మార్గంలోని పున్నతుల క్లాస్ మర్రిచెట్టు వద్ద తూర్పు వైపు నుండి జాతరకు చేరుకోవచ్చు. రామాపురం రోడ్డు ప్రభుత్వ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న రోడ్డు నుండి గద్దగుండ రాచపల్లి చౌటపల్లి మార్గాల ద్వారా కూడా చేరుకోవచ్చు.

## 18న బండలాగుడు పోటీలు..

ప్రతి సంవత్సరం జాతర రోజున అఖిలభారత ఒంగోలు గిత్తల బండ లాగుడ పోటీలు మార్చి 1వ తేదీన జాతరలో నిర్వహిస్తారు. ఈ జాతర సందర్భంగా మార్చి 18 వ తేదీన శనివారం ఉదయం 10 గంటల నుండి గొప్ప బ్రహ్మాండమైన ఒంగోలు గిత్తల ఓల్డ్ కేటగిరి విభాగానికి చెందిన గిత్తలతో బండలాగురు పోటీలు నిర్వ హిస్తారు. ఈ పోటీల్లో గెలుపొందిన వృషభరాలకు మొదటి బహుమతి మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి 1,00,000, రెండవ బహుమతి 80,000,మూడోవ బహు మతి 60,000, నాలుగవ బహుమతి 40,000, ఐదవ బహుమతి 20,000, ఆరవ బహుమతి 10,000 యనమల మదనమోహన్ ప్రధానం చేస్తామని నిర్వా హకులు కానాల గంగిరెడ్డి నంద్యాల వరద రెడ్డిలు బాలయ్య గారి పల్లి వాక్యములు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ రాష్ట్ర యువజన ,రవాణా క్రీడా శాఖ మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లక్ష్మీప్రసాద్ రెడ్డిలు ప్రారంభించనున్నారు.

## భక్తులకు అని సౌకర్యాలు కల్పిస్తాం..



జాతరకు విచ్చేయు భక్తులకు ఎటువంటి ఔషధం అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు కలిగిస్తాం. ప్రత్యేకించి త్రాగునీరు పారిశుద్ధ సమస్యలు ఏర్పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం. జాతర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు. అవసరమైన భక్తులకు వైద్య సౌకర్యం కల్పించుటకు వీలుగా జాతర సమయంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయవలసిందిగా వైద్యాధికారిని కోరడం జరిగింది.

**శ్రీనివాసులు ఆలయ కార్యనిర్వహణ అధికారి.**

## చేపట్టవలసిన అభివృద్ధి పనులు..



ఆలయం వెనుకవైపు గాలిగో పురానికి దాతలు సహకారం ఎంతో అవసరం అలాగే వచ్చే రహదారులు 1.కడప రాయచోటి చిట్లూరు దగ్గర ముఖ ద్వారం2. రాయచోటి వేంపల్లి రహదారి యందు లక్కిరెడ్డిపల్లి మర్రిచెట్టు వద్ద ముఖ ద్వారం 3. ఆలయ వద్ద పడమటి రాజగోపురం 4. ఆలయ మునకు ఈసాన్యమున కోనేరు ఏర్పాటు చేయుట ఈ అభివృద్ధి పనులు చేయుటకు గాను విరివిగా విరాళములు ఇచ్చి ఆలయ అభివృద్ధికి పాటుపడాలని కోరుతున్నాను. కావున మీ వంతు ఆర్థిక సహాయం దేవస్థానం నగదు మరియు డీ.డీ.ల రూపంలో కార్య నిర్వాహన అధికారి శ్రీగంగమ్మ దేవస్థానం అనంతపురం గ్రామం లక్కిరెడ్డిపల్లి మండలం పేరుపైన అందజేసి దేవస్థానం కార్యనిర్వహకాధికారి నుండి తగిన రసీదు పొందవలసిన అన్నారు.

**సోడి వెంకటేశ్వర యాదవ్, గంగమ్మ ఆలయ చైర్మన్**

# ప్రజాఫిర్యాదుల పరిష్కారవేదిక

## ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

- జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్



కడప క్రైం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:

కడప జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ పాల్గొని జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 100 ఫిర్యాదులు పీజీఆర్ఎస్‌కు వచ్చాయి. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వాటిని పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువు లోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీసు శాఖ ద్వారా పరిష్కారం అయ్యే ప్రతి ఫిర్యాదును ప్రజలు స్వేచ్ఛగా మా దృష్టికి తేవచ్చన్నారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను నిర్ణీత సమయంలో చట్ట పరిధిలో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు తమ వినతులను విన్నవించుకుంటున్నారు. వాటిపై సంబంధిత పోలీసు అధికారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి సమస్యను చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. నడవలేని వృద్ధులు, దివ్యాంగుల కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వీల్ ఛైర్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) కె.ప్రకాష్‌బాబు, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ ఎన్.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం కళ్యాణం... కమనీయం...

**వైభవంగా అత్తిరాలలో కళ్యాణోత్సవం**

**పట్టు వస్త్రాలు సమర్పించిన జగన్ మోహన్ రాజు**



పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న జగన్మోహన్ రాజు

రాజంపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

జిల్లాలోని శివ క్షేత్రాలలో ప్రఖ్యాతిగాంచిన ఒకటైన అత్తిరాల కామాక్షి సమేత త్రేతేశ్వర స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది సోమవారం స్వామి కళ్యాణోత్సవానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు.ప్రభుత్వం తరఫున తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగ న్మోహన్రాజు కుటుంబ సభ్యులు పట్టబస్త్రాలను స్వామికి సమర్పించారు. అంతకుముందు ఆలయ అర్చకులు, పాలకవర్గం, అధికారులు జగన్మోహన్ రాజుకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. కళ్యాణం అనంతరం జగన్ మోహన్ రాజు మీడియాతో మాట్లాడుతూ హత్యరాల మహా క్షేత్రాన్ని వేగంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఎంతో మహిమగల హత్యరాల కామాక్షిత్రేతేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించడం చాలా ఆనందంగా ఉందని,కళ్యాణం అందరికీ మంచి జరిగేలా లోకకళ్యాణంగా మారుతుందని ఆకాంక్షిస్తున్నానని,ప్రతి భక్తునికి స్వామివారి కృప ఉండాలని జగన్ మోహన్ రాజు ఆకాంక్షించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీ దృష్ట్యా అన్ని ఏర్పాట్లు చేశామని,భవిష్యత్తులో గొప్ప క్షేత్రంగా తయారు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఆయన తెలియజేశారు.వచ్చే ఏడాది మరింత మెరుగ్గా కళ్యాణాన్ని కనువిందు చేసేలా ఏర్పాటులు చేస్తామన్నారు. భవిష్యత్తులో రాజంపేట ప్రాంతంలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా హత్యరాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కళ్యాణోత్సవం లో ఆలయ చైర్మన్ పూల నాగమణి నరసింహులు, దేవాలయ శాఖ ఆలయ ఈఓ సురేష్, సుబ్రహ్మణ్యం నాయుడు, సుబ్రమణ్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు. కళ్యాణోత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.

# ఘనంగా మాలే పెద్దయ్య స్వామి తిరునాళ





రాయచోటి పిబ్రవరి 16 ప్రభాతవార్త:

మండలంలోని దేవగుడిపల్లి గ్రామం కురవపల్లి సమీపంలో చింతోళ్ల మాలేలో వెలసిన మహిమాన్యుతుడు మాలే పెద్దయ్య స్వామి తిరునాళ సోమవారం వైభవంగా జరిగింది. ఈ తిరునాళ సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామప్రసాద్ రెడ్డి ప్రత్యక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వేలాదిమంది భక్తులకు భారియత్తున అన్నదానం చేశారు.కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతున్న పెద్దయ్య స్వామి దర్శనానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలి వచ్చి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు..ఇక్కడ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. వివిధ ప్రాంతాలనుండి వచ్చిన ఎంతో కాలంగా సంతానం కలగని మహిళలు కోనేటిలో మునిగి దేవరెద్దు వద్ద వరపడ్డారు .సాయంత్రం బండారు చిదిగే కార్యకామాన్ని భక్తులు అందరూ ఈ సన్నివేశాన్ని చూడడానికి ఎగబడ్డారు.అలాగే బండారు కోసం పోటీ పడి దక్కించుకున్నారు. మంగళ వారం ఉదయం మెరవనిగా బయలుదేరి మళ్లీ దేవరెద్దు జల్లావాండ్ల పల్లె కు తీసుకెళుతారు దాంతో మాలే ఉత్సవాలు ముగుస్తాయి. రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమానికి అన్నమయ్య.చిత్తూరు. కడప జిల్లాల కుండి నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

# పక్కాగా ఏకీకృత కుటుంబ సర్వే..

బ్రహ్మంగారిమఠం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:



ప్రభుత్వం చేపట్టిన ఏకీకృత కుటుంబ సర్వేలో వివరాలను పక్కాగా నమోదు చేయాలని ఎంపీడీవో రామచంద్రారెడ్డి ఆదేశించారు. సోమవారం ఎంపీడీఓ తన కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో నూరు శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరు ఇంటి పన్నులు కట్టి అభివృద్ధికి సహకరించాలని కోరారు. పై కార్యక్రమాల్లో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, పరిపాలన అధికారి నరసయ్య, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

# రామపూరం పోలీసుల చేతికి మహరాష్ట్ర దొంగల ముఠా

**కోటిన్నర సొమ్ము స్వాధీనం చేసుకున్న పోలీసులు... వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి కృష్ణమోహన్**

రాయచోటి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

జాతీయ రహదారిలో ఒంటరి డ్రైవింగ్ చేసే వాళ్లే లక్ష్యంగా ఎక్కడో మహా రాష్ట్రకు చెందిన దొంగల ముఠా ఫైనాన్స్ కంపెనీని పేరుతో అక్రమాలకు పాల్ప డుతున్నారు. అలాంటి వారిని రాయచోటి నియోజకవర్గ పరిధిలోని రామాపురం పోలీసులు ఆటకట్టించారు. ఒంటరిగా వాహనాలలో వచ్చే వారిని ముం దుగా మేము పెయిన్స్ కంపెనీ వాళ్ళము అని చెప్పి అనేక రకాలుగా బయబ్రాంతకు గురిచేసి డబ్బులను వసూలు చేసి మోసానికి తెర లేపారు. రామాపురం పోలీసులు ఆ మోసానికి సమాప్తం పలికే విధంగా అడుగులు వేశారు. ఎట్ట కేలకు మహారాష్ట్ర మోసాల ముఠాను అరెస్ట్ చేశారు. నలుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి సుమారు రూ 1, 50, 00,000 విలువైన సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. సోమవారం రాయచోటిలోని డీఎస్పీ కార్యాలయం నందు డీఎస్పీ కృష్ణ మోహన్ సంబంధిత వివరాలను మీడియా సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించారు. ఈ సందర్భంగా డీఎస్పీ కృష్ణ మోహన్ తెలియజేసిన వివరాలు... రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన షేక్ ఇర్ఫాన్ అనే వ్యక్తి ఈ నెల 14 వ తేదీన ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామాపురం పోలీస్ స్టేషన్లో కేసు నమో దు చేసి జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, డి.ఎస్.పి కృష్ణ మోహన్ న్ పర్యవే క్షణలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. రామాపురం సమీపంలోని జాతీ య రహదారిలో మహా రాష్ట్రకు చెందిన లారీ (ట్రక్) డ్రైవర్ షేక్ ఇర్ఫాన్ ను కొందరు వ్యక్తులు ఆపి ఈ ఎం ఐ బకాయిలు పెండింగ్ ఉన్నాయని, మేము ఫైనాన్స్ కంపెనీ వాళ్ళం అని మోసపూరిత మాటలు చెప్పి లారీ (ట్రక్) వా హనాన్ని స్వాధీనం చేసుకొని దొంగిలించారు. చేసేది ఏమి లేక ఇర్ఫాన్ రా మాపురం పోలీసు స్టేషన్ కు వెళ్లి పిర్యాదు చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మే రకు డీఎస్పీ పర్యవేక్షణలో పోలీసులు రెండు బృందాలుగా ఏర్పడి గాలింపు చేపట్టారు. విశ్వసనీయ సమాచారం మేరకు లక్కిరెడ్డిపల్లి సిఐ కృష్ణం రాజు నా యక్, జిల్లా సీసీఎస్ సీఐ చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో, రామాపురం ఎస్ఐ శివకుమార్ తన సిబ్బందితో చిట్లూరు పంచాయతీ గంగమ్మ గుడి మజ్జిగవాండ్లపల్లి, గంగమ్మ గుడి రోడ్డులో నిందితుల ఆచూకీ కనుక్కొని అక్కడికి వెళ్ళారు. నిందితులను గుర్తించి పట్టుకునే ప్రయత్నంలో వారు పారిపోయారు. పోలీసులు వెంబడించి నిందితులను పట్టుకున్నారు. పట్టుబడిన వారిలో మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన రాజ్ పుత్ర మల్లారి షిండే, నిసార్ రఫిక్ షేక్, లక్ష్మణ్ దిగంబర, సూరజ్ రమేష్ ఔరదే లుగా గుర్తించారు. వారి వద్ద నుంచి ఒక లా రీ (ట్రక్), 33 లోహపు ముద్దలు, స్కార్పియో వాహనం, ఒక కొరడా, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొమ్ము విలువ సుమారు రూ 1, 50, 00, 000 ఉంటుందని డీఎస్పీ కృష్ణ మోహన్ తెలియ జేశారు. అదే విధంగా ఇలాంటి దొంగతనాలు వారు అనేకం చేశార అని నింది తులు ఒప్పుకున్నట్లు ఆయన తెలిపారు. నిందితులను కోర్టుకు హాజరుప రుస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ లు కృష్ణం రాజు నాయక్, చంద్రశేఖర్, ఎస్ఐ శివ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



మీడియాకు వివరాలు తెలియజేస్తున్న డీఎస్పీ కృష్ణ మోహన్




# వేడుకగా సాగిన సిరిబండి మహోత్సవం





**పులివెందుల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :**

పులివెందుల మండలంలోని ఆర్. తుమ్మలపల్లి గ్రామం నుంచి చింతల గంగమ్మ ఆలయం వరకు సోమవారం నిర్వహించిన సిరిబండి మహోత్సవం ఘనంగా, వేడుకగా సాగింది. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదినం మరుసటి రోజున ఈ మహోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన సిరిబండిని గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు. భక్తులు భక్తి శ్రద్ధలతో పాల్గొని గంగమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించగా, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి మూల విరాట్ ను ప్రత్యేకంగా అలంకరించారు. గంగమ్మా.. దీవించమ్మా.." అంటూ భక్తులు ప్రార్థనలు చేశారు. గ్రామీణ సంప్రదాయాలు, భక్తి పరవశం కలిసి మహోత్సవానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. వేలాదిగా తరలివచ్చిన భక్తులతో ప్రాంతం జనసందోహంగా మారింది. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా డీఎస్పీ ఆదేశాల మేరకు అర్బన్ సీఐ సీతారామిరెడ్డి తన సిబ్బంది తో కలిసి కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ నియంత్రణతో పాటు భద్రతా ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించారు. లయోలా కళాశాలకు చెందిన స్కౌట్ విద్యార్థులు శిరి బండి ఊరేగింపు సజావుగా సాగడానికి సహాయ సహకారాలు అందించారు. గత కొన్ని సంవత్సరాలుగా శిరి బండి ఊరేగింపులో అవాంచనీయ సంఘటనలు జరుగుతూ వచ్చాయి. ఈ ఏడాది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా సాగడంతో గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు. భక్తుల ఉత్సాహం, గ్రామస్థుల సమన్వయం మధ్య సిరిబండి మహోత్సవం విజయవంతంగా ముగిసింది.

## వెట్టి చాకిరి కేవలం దోపిడీ మాత్రమే కాదు ఇది ప్రాథమిక హక్కుల ఉల్లంఘన పిలుపునిచ్చిన అధికారులు

**పీలేరు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**



పీలేరు.. మరియు ..కంభం వారి పల్లి మండలాల లో పెట్టి చాకిరి నిర్మూలనపై పోస్టర్ మరియు కరపత్రములు, ఆవిష్కరణ మరియు షాపుల తనిఖీ అన్నమయ్య జిల్లా వెట్టిచాకిరి విమోచన కొయిలేషన్ జిల్లా కన్వీనర్ లలితమ్మ.. వారి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వెట్టి చాకిరి నిర్మూలన పై అవగాహన కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు పీలేరు మరియు కంభం వారి పల్లి మండల కేంద్రాలలో వెట్టిచాకిరి నిర్మూలనపై పోస్టర్లు మరియు కరపత్రములు పీలేరు లేబర్ ఆఫీసర్ జగదీష్, కంభంవారిపల్లి మండల విద్యాశాఖ అధికారి రెడ్డి భాషా కంభం వారి పల్లి పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ వెంకట స్వామి రెడ్డి మోహన్ ఐ సిడిఎస్ డిపార్ట్మెంట్ శ్రీదేవి పీలేరు ఎంపీడీవో జి శివశంకర్ డిప్యూటీ ఎంపీడీవో యుగంధర్ ఏవో రాజేశ్వరి మరియు మండల పరిషత్ కార్యాలయ సిబ్బందితో పాటు గ్రేట్ విజన్ సొసైటీ బిజులీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జి వి సుబ్రహ్మణ్యం బాబు చేతుల మీదుగా వెట్టిచాకిరి నిర్మూలన పై అవగాహన పోస్టర్లు మరియు కరపత్రములు విడుదల చేయడం జరి గినది. షాపు యజమానులకు వెట్టిచాకిరి నిర్మూలనపైన మరియు చట్టాల పైన అవగాహన కల్పించడం జరిగింది. అన్నమయ్య జిల్లా వెట్టి చాకిరి విమోచన కోయిలేషన్ సభ్యులు గ్రేట్ విజన్ సొసైటీ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జి వి సుబ్రహ్మణ్యం బాబు పీలేరు లేబర్ ఆఫీసర్ జగదీష్ గారు మండల విద్యాశాఖ, శిశు సంక్షేమ శాఖ, మొదలగువారు పాల్గొన్నారు.

## ఓంకార స్వామి దేవాలయంలో విశేష పూజలు

**బద్వేల్ అర్బన్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :**



బద్వేల్ పట్టణం తెలుగు గంగ కాలనీ శ్రీ దత్త సాయి బాబా ఆలయ ప్రాంగణంలో వెలసిన శ్రీ శ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం శ్రీ లక్ష్మీ సమేత అనంతపద్మనాభస్వామి, పార్వతి సమేత ఓంకార స్వామి ఆలయంలో సోమవారం తెల్లవారుజాము నుండి ఆలయ పండితులు ఆధ్వర్యంలో వివిధ రకాల ప్రత్యేక పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించారు, మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని స్వామివారి అలంకారమునకు సహకరించిన పద్మావతి హాస్పిటల్ పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి సతీమణి గైనకాలజిస్ట్ పద్మావతి కుటుంబ సభ్యులు స్వామివారి అలంకారమునకు సహకరించిన వారికి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి గజమాలతో శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను సతీష్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు, ఆలయంలో స్వామివారిని దర్శించుకున్న భక్తులు అందరికీ అయ్యప్ప స్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు భక్తులకు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యులు ఆలయ సిబ్బంది వేద పండితులు భక్తులు పాల్గొన్నారు.

## మదనపల్లిలో ఏడేళ్ల బాలిక మిస్సింగ్

**మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త.**



మదనపల్లి పట్టణంలో ఓ ఏడేళ్ల బాలిక అదృశ్యమైన ఘటన సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం...మదనపల్లి టౌన్, కాట్లాటపల్లి రోడ్ లో నివాసం ఉన్న ఎస్. గోపీనాథ్ కుమార్తె ఎస్. రుషిక ప్రియ (7) ప్రతిభ స్కూల్ లో 2వ తరగతి చదువుతోంది. సోమవారం సాయంత్రం 4:30 గంటల సమయంలో రోడ్డు వద్ద ఆడుకుంటూ కనిపించకుండా పోయింది. బాలిక కోసం చుట్టుపక్కల వెతికినా ఫలితం లేకపోవడంతో, ఆందోళనకు గురైన తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. బాలిక ఎక్కడైనా ఉన్నట్టు సమాచారం తెలిస్తే వెంటనే మదనపల్లి 1 టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ 9440796739, 9440796740కు తెలియచేయాలని కోరుతున్నారు.

## పొలతల క్షేత్రంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

**పెండ్లిమర్రి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**



పెండ్లిమర్రి మండలం గంగనపల్లి పంచాయతీ పొలతల ఓక్షేత్రంలో సోమవారం ఉదయం 7 గంటలకు గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందడం జరిగింది. ఆ వ్యక్తి వయసు సుమారు 60 సంవత్సరాలు ఉండవచ్చని ఘటనా స్థలంలో ఎటువంటి ఆధారం లభించలేదని అతని ఒంటిపై తెల్లని మాసిపోయిన చొక్కా, గళ్ల లుంగీ ఉందని బట్టతల ఉందని ఎవరైనా ఈ మృతదేహాన్ని గుర్తిస్తే పెండ్లిమర్రి పోలీసులను సంప్రదించాలని ఎస్సై తులసీ నాగప్రసాద్ తెలిపారు. వారి బంధువులు ఎవరైనా ఉంటే 9121100527కు ఫోన్ చేయాలన్నారు.

## శ్రీకృష్ణదేవరాయ సేవా రత్న జాతీయ పురస్కారం

**బ్రహ్మంగారిమఠం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**

మండలంలోని తోటపల్లె గ్రామం శ్రీ అచలానంద ఆశ్రమం నందు సోమవారం శ్రీకృష్ణదేవరాయలు జయంతి సందర్భంగా జరిగిన రాయల జాతీయ మహాకవి సమ్మేళనం, శ్రీకృష్ణదేవరాయ సేవారత్న జాతీయ పురస్కారం సభలో రచయిత చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ కు మాజీ రాజ్య సభ సభ్యులు నరెడ్డి తులసిరెడ్డి విరజనంద స్వామి హాజరై శ్రీకృష్ణదేవరాయ సేవ రత్న జాతీయ పురస్కారం ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రచయిత మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో శాసనాలు, వీర గల్లులు, పురాతన ఆలయాల చరిత్ర, పుష్పగిరి కుడ్య శిల్పాల విశిష్టతపై చేస్తున్న పరిశోధన, పుష్పగిరిని విద్యార్థులు సందర్శించడంలో పాటుపడడం వంటి విషయాలను గుర్తించి ఈ అవార్డు తనకు వరించిందని తెలిపారు. బొమ్మిశెట్టికి పూలమాల వేసి శాలువా కప్పి, ప్రశంసా పత్రాన్ని రాయల భువన విజయం సాహిత్య వేదిక అధ్యక్షులు బొల్లు రామ్మోహన్, శ్రీకృష్ణదేవరాయ ఫౌండేషన్ చైర్మన్ అల్లం రంగనాయకులు రాయల్ అందించి సత్కరించారు.



## బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

**పెండ్లిమర్రి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డీఎం ఓబులేసు యాదవ్ పేర్కొన్నారు. సోమవారం వైవీయూలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రవేశపెట్టిన బడ్జెట్ విద్యారంగానికి నామమాత్రంగా నిధులు కేటాయించారన్నారు. రాష్ట్ర బడ్జెట్ రూ.3,32,205 కోట్లు కాగా అందులో 30 శాతం నిధులు విద్యకు కేటాయించారని విద్యారంగ అభివృద్ధికి ఏర్పాటైన ప్రముఖ కోటా రీ కమిషన్ చెప్పిందని కానీ ఏమాత్రం పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం కంటే తక్కువ కేటాయించిందన్నారు. విద్యకు కీలకమైన రాష్ట్రంలోని యూనివర్శిటీలకు జీతాలకు నధులు ఇచ్చారు తప్ప వర్శిటీలలో పరిశోధనలకు విద్యకు వాటి అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా ఎక్కువ కేటాయించలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వంశీ, ఉపాధ్యక్షులు శివ కేశవ, మధు, బాలు, తదితరులు పాల్గొన్నారు.

## నా బిడ్డను చంపేశారేమోనని అనుమానంగా ఉంది..?

**మదనపల్లెక్రైమ్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త.**



నా బిడ్డను చంపేశారనే అనుమానంగా ఉంది. విచారించి న్యాయం చేయాలని సోమవారం ప్రజా సమస్యల పరిష్కారవేదికలో ఓ బాధితురాలు ఫిర్యాదు చేసింది. మండలంలోని వలసపల్లి గ్రామం, అరవవాండ్లపల్లెకు చెందిన లక్ష్మీనారాయణ, లక్ష్మమ్మ దంపతుల కుమారుడు పూలదివాకర్ (31) బెంగళూరులోని ఓ కంపెనీలో పనిచేసేవాడు. జనవరి 1 ఇంటికి వచ్చి స్నేహితులతో కలిసి బయటకు వెళ్లి, అనంతరం తిరిగి ఇంటికి రాలేదు. నెలన్నర కావస్తున్నా మా కుమారుడి ఆచూకి లభించలేదని, పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని బాధితురాలు లక్ష్మమ్మ వాపోయింది. నా బిడ్డకు ఏమైందో ఏమో అన్న ఆందోళనతో కుటుంబ సభ్యులం నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని, విచారించి నా బిడ్డ ఆచూకి తెలపాలని కోరింది.

## బండవీధికి దారేదీ... పాదచారులకూ ఇబ్బందే...

**పీలేరు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**



పట్నం దినదినా అభివృద్ధి చెందుతున్న స్థానిక సమస్యలు మాత్రం తీరడం లేదు. ప్రధానంగా పట్టణంలో బండవీధి చాలా పాతది. ఈ వీధి చాలా ఇరుకుగా ఉంటుంది. ఒకప్పుడు ఇక్కడ ద్విచక్ర వాహనాలతో పాటు ఆటోల రాకపోకలు కూడా జరుగుతుండేవి. ప్రధాన రహదారి నుంచి వీధి ప్రారంభంలో దారి ఇరుకుగా మారడంతో వీధిలో నివాసం ఉంటున్న వారు తమ అవసరాలకు, అత్యవసరాలకు ఆటో లాంటి వాహనాన్ని వీధిలోకి తీసుకురావాలంటే అది సమస్యగా పరిణమించింది. దానికి తోడు ప్రధాన రహదారిపై ఆర్‌ఓబి నిర్మాణం పనులు కూడా జరుగుతుండడంతో వీధి ప్రారంభంలో రోడ్డు, మురుగునీటి కాలువ దెబ్బతింది. పాదచారుల రాకపోకలకు కూడా సమస్యగా మారింది. ఇక్కడ నివాసముండే వృద్ధులు, వికలాంగులు, గర్భవతులకు ఏదైనా అత్యవసర వైద్యం కోసం వెళ్లాలంటే ప్రధాన రహదారి వరకు నడక సాగించాల్సిందే. ఎన్నికల సందర్భంగా నాయకులు నేతలు హామీలు ఇవ్వడం తప్ప వాటిని ఆచరణలో పెట్టడం లేదు. పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, ఉన్నతాధికారులు స్పందించి బండ వీధికి దారి సౌకర్యం కల్పించేందుకు తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ప్రమాదవశాత్తు గడ్డివాములు దగ్ధం

**దువ్వూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గోపులాపురం గ్రామంలో ఆదివారం రాత్రి ప్రమాదవశాత్తు రెండు గడ్డివాములు దగ్ధమైనట్లు బాధితుడు తెలిపారు. వివరాల్లోకి వెళితే గోపులాపురం గ్రామానికి చెందిన మూలె ఈశ్వర్ రెడ్డి, మూలే లక్ష్మీనారాయణ రెడ్డి గడ్డివాములు అర్ధరాత్రి దాటిన తర్వాత ప్రమాదవశాత్తు కాలిపోయాయి. వెంటనే ప్రొద్దుటూరు నుండి అగ్నిమాపక యంత్రం వచ్చి మంటలను అదుపు చేసింది. సుమారు 20 ఎకరాల్లో ఉన్న వరి గడ్డిని వామి వేస్తున్నామని వాటి విలువ లక్ష ఇరవై వేలు రూపాయలు ఉంటుందని బాధితుడు తెలిపారు. మూలె ఈశ్వర్ రెడ్డికి చెందిన 12 ఎకరాల గడ్డి అలాగే లక్ష్మీనారాయణ రెడ్డికి చెందిన 8 ఎకరాల గడ్డి కాలిపోయినట్లు పేర్కొన్నారు. పూర్తిగా కాలిపోవడంతో మేత ఎలా తేవాలో అని ఇద్దరూ ఆందోళన చెందుతున్నారు. సంఘటన స్థలాన్ని వీఆర్ఓ పరిశీలించారు.

## నేడు నులి పురుగు మందులు పంపిణీ

**దువ్వూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని అన్ని అంగన్వాడి కేంద్రాలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత, హైస్కూల్ లు, ఇంటర్ కాలేజీలు చదివే విద్యార్థులకు మంగళవారం నులిపురుగులకు సంబంధించిన ఆల్బెండజోల్ అనే మాత్రలను పంపిణీ చేస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ సురేష్ బాబు తెలిపారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం 6 నెలలకు ఒకసారి ఈ మందులను పిల్లలకు ఉచితంగా ఇస్తారన్నారు. వీటివల్ల కడుపులో పురుగులు, నులిపురుగులు, ఇతరత్రా బ్యాక్టీరియా నశించి పోతుందని అందువల్ల వీటిని ప్రతి ఒక్కరూ వైద్య సిబ్బంది ద్వారా తీసుకోవాలన్నారు.

## ఓదేటి యల్లమ్మ ఊరేగింపు ఉత్సవాలు

**పీలేరు ఫిబ్రవరి 16, ప్రభాతవార్త;**



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం శ్రీ ఓదేటి యల్లమ్మ ఊరేగింపు ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. అన్నమయ్య జిల్లా పీలేరు మండలం ముదుపుల వేముల గ్రామం రెడ్డివారి పల్లిలో శ్రీ ఓదేటి యల్లమ్మ ఊరేగింపు ఉత్సవాలు, చాందినీ బళ్ళు,దీరి,బాజా భజంత్రీలు, మేళ తాళాలు, సకల కళా నృత్యాలతో గ్రామస్తులకు కనువిందు చేశాయి. ఈ కార్యక్రమం పల్లవోలు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అంబరాన్ని అంటాయి. భక్తులు భక్తి శ్రద్ధలతో పుణ్యస్నానాలు ఆచరించి, శ్రీ ఓదేటి యల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీ ఓదేటి యల్లమ్మ ట్రస్ట్ చైర్మన్ పల్లవోలు హేమచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం జెరి స్నానాలు, అన్నదాన కార్యక్రమాలు, చాందిని బండ్లు, హరికథ నిర్వహించనున్నట్లు తెలిపారు.

## 22, 23న ఏఐటీయూసీ జిల్లా మహాసభలు..

**వేంపల్లె ఫిబ్రవరి 16 (ప్రభాత వార్త)**



కార్మికులు, ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) 12వ జిల్లా మహాసభలు ఫిబ్రవరి 22, 23 తేదీల్లో కడపలో నిర్వహించనున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. సోమవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో మహాసభలకు సంబంధించిన గోడపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కేసీ బాదుల్లా, నియోజకవర్గ ఏరియా అధ్యక్షుడు బళ్లారపు రామాంజనేయులు, కార్యదర్శి బ్రహ్మం, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ప్రభావతి తదితరులు మాట్లాడారు. ప్రస్తుతం కార్మిక వర్గంపై దాడులు పెరిగాయని, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను హరించివేస్తున్నాయని వారు విమర్శించారు. పోరాటాలతో సాధించిన కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయడం వల్ల కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగడం లేదన్నారు. అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన సిబ్బందిని ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు సెస్ నిధులతో సంక్షేమ పథకాలు సమర్థంగా అమలు చేయాలని కోరారు. మహాసభలో కార్మికుల సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు నాయకులు తెలిపారు.

## రాష్ట్ర ప్రగతి కి తోడ్పడే బడ్జెట్

**వేంపల్లి:ఫిబ్రవరి16(ప్రభాత వార్త)**



2026, 27 సంవత్సరానికి అసెంబ్లీ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర ప్రగతి కి ఎంతో తోడ్పడు తుందని అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగ పడుతుందని బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు పీవీయెస్ వి ప్రసాదరావు సూగురు రఘునాథ రావు లు ఒక ప్రకటన లో ప్రశంశించారు. సంక్షేమం అభివృద్ధి రెండిటిని ప్రాధాన్యత గా తీసుకోవడం పోలవరం అమరావతి నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రశంశించ నీయమన్నారు. ఏపీ వెల్త్ ఫండ్ ఏర్పాటు తో ప్రైవేట్ పెట్టుబడులు అధికంగా వచ్చే అవకాశం ఉందని అన్నారు.ముఖ్యం గా రాయలసీమ అభివృద్ధి కి అధిక ప్రాధాన్యత ఇవ్వడం సంతోషం అని 30వేల కోట్లు కేటాయించడం హర్ష నీయమని అన్నారు. బలహీన వర్గాల అభివృద్ధి కి 53వేల కోట్లు కేటాయించడం సంతోషం అని బ్రాహ్మణ కార్పొరేషన్ కు అందులోనే నిధులు కేటాయింపు చేసారని అన్నారు. బ్రాహ్మణ లకు సబ్సిడీ రుణాలు కోసం బడ్జెట్ లో 23కోట్లు కేటాయించడం పట్ల హర్షం తెలుపుతూ ఆ మొత్తాన్ని 50కోట్లు కు పెంచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దివ్యాంగులకు ఇంద్రధనస్సు పేరుతో ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం కల్పించడం సంతోషమన్నారు. గ్రామీణ పేద రిక నిర్మూలన కింద 1876కోట్లు కోట్లు కేటాయించడం తో గ్రామీణ ప్రాంతాలలో స్వయం ఉపాధి పతకాలకు అవకాశం ఉంటుంది అన్నారు.దేవాలయాల అభివృద్ధి కి బడ్జెట్ లో ప్రాధాన్యత ఇచ్చారని అర్చకుల జీతాలు కూడా పెంచేటందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేక పోయిన దిగజారి న ఆర్థిక వ్యవస్థ ను మెరుగు పరచ దానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి ప్రశంస నీయమని ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపు తున్నట్లు పేర్కొన్నారు.

## నకిలీ మద్యంతో కూటమి ప్రభుత్వం దోపిడీ

**పీలేరు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**



కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల ద్వారా అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఇచ్చిన హామీలను మరిచిపోయి కేవలం జగన్మోహన్ రెడ్డిని టార్గెట్ చేసుకొని విమర్శిస్తున్నారు మొన్న మంత్రి పళ్ళ రవీంద్ర మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో కల్తీ మద్యం ద్వారా కోట్లాది రూపాయలు దండుకున్నారని విమర్శించారు ఇది ఎంత వరకు సమంజసమని అడుగుతున్నాను కోట్ల ప్రభుత్వం వచ్చిన వెంటనే నకిలీ మద్యం తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నది మీరు కాదని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను నకిలీ మద్యం ద్వారా కోట్లాది రూపాయలు దండుకుంటూ కూటమి నాయకులకు లబ్ధి చేకూరుస్తూ ఉంది నకిలీ మద్యం ద్వారా ఎందరో ప్రాణాలను బలిగొన్నారు నకిలీ మద్యం తయారు చేస్తూ కూటమి నాయకులు పట్టు పడడం అందరికీ తెలిసిందే దానిని కప్పుపుచ్చుకోవడానికి జగన్మోహన్ రెడ్డి పైన నిందలు వేస్తూ విమర్శిస్తున్నారు నకిలీ మద్యం తయారు చేసింది కూటమి ప్రభుత్వమే అని రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు మీ తప్పులను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పైన రుద్దడం ఎంతవరకు సమంజసమని అడుగుతున్నాను. ఇంతవరకు ఆడబిడ్డ నిధి 1500 ఇవ్వలేదు అలాగే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి నెలకు 3000 ఇవ్వలేదు ఇవన్నీ మర్చిపోయి కేవలం జగన్మోహన్ రెడ్డిని విమర్శించడం తగుదని హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి హరి మండల అధ్యక్షులు ఎస్సీ సెల్ సహదేవయ్య మేస్త్రీ రామకృష్ణ పాల్గొన్నారు.

## విద్యార్థుల సేవాభావం ప్రతిభా ప్రదర్శన

### తిరునాళ్లలో భక్తులకు మార్గదర్శనం

### ప్రజల నుంచి అందుతున్న ప్రశంసలు

**పులివెందుల, ఫిబ్రవరి 16, ప్రభాత వార్త :**

పులివెందులలోని లయోలా డిగ్రీ కళాశాలకు చెందిన మొదటి సంవత్సరం స్కౌట్ విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో పాల్గొని మరోసారి తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థకు అనుబంధంగా ఉన్న ఈ విద్యార్థులు కళాశాల ప్రిన్సిపల్ జోజి రెడ్డి అనుమతితో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.పులివెందుల సర్కిల్ ఇన్స్పెక్టర్ పిలుపు మేరకు కృష్ణంగారి పల్లె సమీపంలోని గంగమ్మ చింతల తిరునాళ్ల సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో స్కౌట్ విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. భారీగా తరలి వచ్చిన భక్తులకు మార్గదర్శనం చేయడం, క్యూలైన్ల నిర్వహణలో పోలీసులకు సహకరించడం, అవసరమైన సమాచారాన్ని అందించడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల క్రమశిక్షణ, సేవాభావం మరియు బాధ్యతాయుత ప్రవర్తన భక్తుల ప్రశంసలను అందుకుంది. కార్యక్రమాన్ని స్కౌట్ కోఆర్డినేటర్ జి . సాయి నరేంద్ర కుమార్ రెడ్డి పర్యవేక్షి ంచగా, ప్రిన్సిపల్ జోజిరెడ్డి విద్యార్థుల సేవా స్ఫూర్తిని అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు మరియు సేవా దృక్పథాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా లయోలా స్కౌట్ విద్యార్థులు సమాజానికి ఆదర్శంగా నిలిచారు.



## శైవక్షేత్రాలలో ఉచిత వైద్య శిబిరం

**పీలేరు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

అడవిపల్లె సమీపంలోని వెలసిన శ్రీ శ్రీ శ్రీ మద్దుండాల మల్లేశ్వరస్వామి శైవక్షేత్రములో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము తలుపుల ప్రధాన వైద్యాధికారుల ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం నుండి నిర్వహించిన వైద్య శిబిరం లో 247 మందికి చిరువ్యాధులను పరీక్షించి అవసరమగువారికి మందులు మాత్రలు ఇచ్చి సూచన సలహాలు ఇచ్చారు. వీరి సిబ్బందితో కలిసి తినుబండారాలు అమ్మే ప్రదేశాల్లోనే కాకుండా అవసరమగు ప్రాంతాల్లో పరిసరల పరిశుభ్రత ,సురక్షిత నీటినే త్రాగాలని, చేతుల శుభ్రత వీటి ఆవశ్యకతను గూర్చి అక్కడి దుకాణ దారులకు తెలియజేశారు. లేనిచో కలిగే అనారోగ్య సమస్యలుగూర్చి తెలిపి,మేలైన ఆరోగ్య నియమాలు పాటిస్తే అందరం క్షేమమని కితాబిచ్చారు. కార్యక్రమంలో ఏయన్ యం నాగవేణి, ప్రమీల, కృష్ణ మ్మ,ఫేమున్నిసా,సిహెచ్ ఓ లావణ్య ,రెడ్డెప్ప,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములపై అక్రమ నిర్మాణాలు

**పీలేరు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**

పీలేరు పట్టణంలో ప్రభుత్వ భూములపై ఆక్రమణలు రోజురోజుకూ పెరుగుతున్నాయని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ ఆందోళన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యాలయం పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలంలో రాత్రికిరాత్రే అక్రమంగా రేకులతో గది నిర్మించడం తీవ్రంగా ఖండనీయమని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానికులు పలుమార్లు అధికారుల దృష్టికి విషయం తీసుకెళ్లినా ఫలితం లేకపోవడం విచారకరమన్నారు. గతంలో కూడా ఈ అంశంపై ఎన్.ఎస్.యూ.ఐ ఆధ్వర్యంలో వినతిపత్రాలు సమర్పించి, సంబంధిత అధికారులతో చర్చలు జరిపినప్పటికీ శాశ్వత పరిష్కారం లభించలేదని తెలిపారు. అధికారుల అలసత్వం ఆక్రమణదారులకు అవకాశంగా మారిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. ఇటీవల ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాన్ని పంచాయతీ అధికారులు అడ్డుకున్నప్పటికీ, మళ్లీ తాత్కాలిక నిర్మాణాలు వెలసడం దురదృష్టకరమని పేర్కొన్నారు. నిన్న రాత్రి మహాశివరాత్రి సందర్భంగా అక్రమంగా నిర్మాణం చేపట్టారని సమాచారం అందడంతో, తాను పీలేరు పంచాయతీ ఈవోకి చరవాణి ద్వారా వెంటనే సమాచారం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఈవో ఎవరు ఎటువంటి అక్రమ నిర్మాణాలు చేపట్టినా వాటిని తొలగిస్తాము, మీరు ఆందోళన చెందకండి" అని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. కావున, ప్రభుత్వ భూమిపై నిర్మించిన అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పారదర్శక పాలన అందిస్తున్నామని చెప్పుకునే ప్రభుత్వం ఈ అంశంపై తక్షణమే స్పందించాలని కోరారు.

## ఘనంగా సీతమ్మ గుట్ట తిరణాల

**సదుం ఫిబ్రవరి 16 ప్రభాత వార్త**

మండల పరిధిలో సోమవారం శివాలయాల్లో ఉత్సవాలు ఘనంగా ముగిసాయి. అమ్మగారి పల్లి పంచాయతీ సీతమ్మ గుట్టపై వెలసిన శివాలయంలో తిరునాళ్ల ఘనంగా నిర్వహించారు. అమ్మగారిపల్లి నుంచి సీతారామ లక్ష్మణ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి సీతమ్మ గుట్టపై ప్రతిష్టించారు. అనంతరం తిరుణాల నిర్వహించారు. గుట్ట కింద మారుతి సేవాశ్రమంలో వివిధ రకాలైన పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. అదే విధంగా సదుంలోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. భక్తులు కొబ్బరికాయలు కొట్టి హారతులు సమర్పించి పూజలు చేశారు. మొరవ పల్లె వద్ద శివకోన సిద్దేశ్వర స్వామి ఆలయంలో ఊటుపల్లె దేవలం బోడు ఆలయం వద్ద, మతుకువారిపల్లి మల్లికార్జున స్వామి ఆలయం వద్ద రాత్రి వీధి నాటకాలు ప్రదర్శించారు. భక్తులు జాగరణ చేశారు. జాండ్రపేట అరుణాచలేశ్వర సవాలయంలో స్వామివార్లకు కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

## పొలతల హుండీల లెక్కింపు

**పెండ్లిమర్రి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**

పొలతల శ్రీ మల్లేశ్వర స్వామి హుండీలను మహాశివరాత్రి అనంతరం లెక్కించడం జరిగింది. సీఎఫ్ఓ అన్నమయ్య జిల్లా అసిస్టెంట్ కమిషనర్ విశ్వనాథ్ మరియు కడప అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయం సూపరింటెండెంట్ శ్రీమతి రమణమ్మ ఆలయ కార్యనిర్వాహణాధకారి మూడే కృష్ణానాయక్, ఆలయ ఛైర్మన్ సిరిగిరెడ్డి రాజారెడ్డిల పర్యవేక్షణలో పాలకమండలి సభ్యులు, భక్తులు సేవకులు, దేవస్థాన సిబ్బంది హుండీని లెక్కించడం జరిగింది. శ్రీమల్లేశ్వరస్వామి దేవస్థానం యొక్క తాత్కాలిక హుండీ రూ.6,04,441లు, శ్రీఅక్కదేవతల దేవస్థానం తాత్కాలిక హుండీ రూ.5,36,754లు, శ్రీబండెన్న స్వామి దేవస్థానం తాత్కాలిక హుండీ రూ.69173, శ్రీపుట్టాంజనేయస్వామి దేవస్థానం తాత్కాలిక హుండీ రూ.7566 కలిపి మొత్తం రూ.12,17,934 రావడం జరిగింది. మిక్స్‌డ్ బంగారం సుమారు 1 గ్రాము, సుమారుగా మిక్స్‌డ్ వెండి 724 గ్రాములు రావడం జరిగింది.

## ఆంధ్రప్రదేశ్‌లో భిక్షాటన పై పూర్తి నిషేధం

### ( భిక్షాటన నివారణ (సవరణ)చట్టం-2025 కు గవర్నర్ ఆమోద ముద్ర)

**బద్వేలు లీగల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**

మన దేశములో సుమారు 20 రాష్ట్రాలు 2 కేంద్రపాలిత ప్రాంతాలు భిక్షాటనకు వ్యతిరేకంగా తమ స్వంత చట్టాలను కలిగి వున్నాయి. ఈ చట్టాలు చాలా వరకు బాంబే ప్రివెన్షన్ ఆఫ్ బెగ్గింగ్ ఆక్టు-1959ని ఆధారంగా చేసుకుని రూపొందించబడ్డాయి. దేశంలోనే మొట్టమొదటి భిక్షాటన రహిత నగరంగా మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ గుర్తింపు పొందినది. ఈ నగరం వరుసగా 8 సార్లు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులను కూడా పొంది అత్యంత పరిశుభ్రమైన నగరంగా పేరుగాంచినది. ఈ నగరంలో భిక్షాటన చేయడం, భిక్షం ఇవ్వడం కూడా పూర్తిగా నిషేధించారు. ఈ ఉత్తర్వులను ఉల్లఘించినవారికి జరిమానాలు కూడా విధిస్తారు. దీనిని స్ఫూర్తిగా తీసుకుని మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము దృష్టి సారించి ఆంధ్రప్రదేశ్ ప్రివెన్షన్ ఆఫ్ బెగ్గింగ్ ఆక్టు-1977 (ఆక్టు 12/1977) చట్టాన్ని మన ప్రభుత్వము సమూలంగా మార్పులు చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భిక్షాటనను పూర్తిగా నిషేధిస్తూ ఈ మేరకు తీసుకువచ్చిన " భిక్షాటన నివారణ(సవరణ) చట్టము-2025" కు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఆమోదముద్ర వేయడంతో ఇది అధికారికంగా అమలులోనికి వచ్చినది. 2025వ సంవత్సరము సెప్టెంబరు నెల 19వ తేదీన బిల్లు నెం.13/2025 రుగా ఈ చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ రాజపత్రములో ప్రచురించారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా భిక్షాటన చేయడం చట్టరీత్యా నేరంగా పరిగణిస్తారు. రాష్ట్రంలో భిక్షాటన అనేది ఒక వ్యవస్థీకృత మాఫియాగా మారిందని ప్రభుత్వము గుర్తించడమేకాక దీనిని కొందరు అడ్డుగా చేసుకుని నిరుపేదలను దోపిడీ చేస్తున్నారని ఈ పరిస్తితిని అరికట్టాలని ప్రభుత్వము లక్ష్యంగా పెట్టుకుని ఈ క్రొత్త చట్టాన్ని అమలుకు తెచ్చింది. ఈ క్రొత్త చట్టము అమలు బాధ్యతను సంక్షేమ, పోలీసు శాఖలు సంయుక్తంగా పర్యవేక్షిస్తాయి. భిక్షాటన చేసే నిరుపేదలు, నిస్సహాయులకు పునరావాసం కల్పించి వారికి గౌరవ ప్రదమైన జీవితాన్ని అందించడమే ఈ చట్టము యొక్క ముఖ్య ఉద్దేశ్యము. కాగా చట్టంలోని కీలక పదాలను మారుస్తూ 1977 నాటి భిక్షాటన నిషేధ చట్టానికి ముఖ్యమైన సవరణలు చేసింది. జాతీయ మానవ హక్కుల కమీషను సూచనల మేరకు చట్టంలో ఉన్న "లెప్పర్", "లూనాటిక్" వంటి అభ్యంతరకరమైన పదాలను తొలగించింది. ఈ పదాలు కుష్ఠు, మానసిక వ్యాధిగ్రస్థులను కించపరచేలా వున్నాయని కమీషను అభిప్రాయపడింది. ఈ సూచనను స్వీకరించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము "లెప్పర్" స్థానములో 'కుష్ఠు వ్యాధి సోకిన వ్యక్తి' అని "లూనాటిక్" స్థానములో 'మానసిక వ్యాధి గ్రస్థుడు' అని మార్పులు చేస్తూ, ఈ చట్టప్రకారము భిక్షాటన చేయడము నేరముగా పరిగణిస్తూ భిక్షాటనను పూర్తిగా నిషేధిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఈ చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చింది.

## నాణ్యమైన పరిష్కారం అందించండి

**కడప, ఫిబ్రవరి 16: ప్రభాతవార్త:**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నిధి మీనా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ వారి తో పాటు డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడువివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈవేదిక ద్వారా అంతే అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని, అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలన్నారు.

## పేరు మార్పు

కడప జిల్లా సుండుపల్లి మండలం ఈడిగపల్లె, పొలిమేరపల్లె గ్రామం, డోర్ నెంబర్ 19/15, ఎపి pin: 516115లో గాడిదల వెంకటసుబ్బయ్య S/O గాడిదల సుబ్బయ్య, పాస్పోర్ట్ నెంబర్(S7630791) అ యిన నేను నివాసం ఉంటున్నాను. నా కుమార్తె పాస్పోర్ట్(W0767883) లో పొరపాటున నా పేరును గాడిదల నాగయ్యగా పేర్కొన్నారు. అందువల్ల నా కుమార్తె పాస్పోర్టులో నా పేరును గాడిదల వెంకటసుబ్బయ్యగా మార్చేది.

## స్కూల్ పిల్లలకు అద్దాలు పంపిణీ

రాయచోటి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

రాయచోటి పట్టణంలోని అర్బన్ క్లినిక్ బ్లైండ్ కంట్రోల్ సొసైటీ కార్యాలయంలో స్టేట్ జాయింట్ డైరెక్టర్ సునీల్ కుమార్ నాయక్ స్కూల్ పిల్లలకు 3006 కంటి అద్దాలకు గాను 2587 కంటి అద్దాలను అందజేశారు. ఆయన ఈరోజు జిల్లా బ్లైండ్ కంట్రోల్ సొసైటీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. స్కూల్ పిల్లలకి ఇచ్చిన కంటి అద్దాల నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే కార్యాలయం నందు పలు రికార్డులను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ రియాజ్ బేగ్, విజయ, రంజిత్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## చిప్ డిజైన్ నైపుణ్యాలతో ఉద్యోగ అవకాశాలు

కురబలకోట ఫిబ్రవరి 16 ప్రభాతవార్త.



కురబలకోట మండలం అంగళ్ళు గ్రామ సమీపంలోని మిట్స్ డీమ్డ్‌టుబీ యూనివర్సిటీ నందు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ మరియు స్కిల్ డెవలప్మెంట్ సెల్ విభాగం వారు మిట్స్ ఐ.ఈ.టీ.ఈ స్టూడెంట్ చాప్టర్ వారి సహకారంతో వీ.ఎల్.ఎస్.ఐ మరియు ఎలక్ట్రోమాగ్నెటిక్ అకాడెమిక్ నుండి పరిశ్రమ వరకు ప్రయాణం" అనే అంశంపై సోమవారం అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అకాడెమిక్ స్థాయిలో అభ్యసించే సి.మాస్ సెమీకండక్టర్ సాంకేతికత, డిజిటల్ ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ తయారీ ప్రక్రియ, మ్యాక్స్‌వెల్ సమీకరణాలు, ప్రసార రేఖలు మరియు తరంగ ప్రసరణ వంటి ప్రాథమిక అంశాలు పరిశ్రమలో ఎంత ముఖ్యమో వివరించారు.

## మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే చర్యలు తప్పవు

తంబళ్లపల్లె ఫిబ్రవరి 16 ప్రభాతవార్త ః

మద్యం సేవించి డ్రైవింగ్ చేసి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని అలా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ అనిల్ కుమార్ హెచ్చరించారు. సోమవారం సాయంత్రం క్రాస్ రోడ్‌లో ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, అతివేగంతో ప్రజలను ఇబ్బంది పెట్టడం, మైనర్ల చేతికి వాహనాలు ఇవ్వడం లాంటి చర్యలు చేయరాదన్నారు. ద్విచక్ర వాహనాలు సైతం రోడ్డుకు అడ్డంగా దుకాణాలకు ముందు ఉంచి రాకపోకలకు, పాదచారులకు ఇబ్బంది లేకుండా పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. వాహన చోదకులు రికార్డులు దగ్గర ఉంచుకొని రోడ్డు భద్రత సూచనలు కచ్చితంగా పాటించాలని హెచ్చరించారు. ఆయన వెంట ఏఎస్ఐ నజీర్ భాష, సిబ్బంది రాఘవ, జమీల్, ప్రజలు ఉన్నారు.

## క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగాలి

సోమల ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త)



విద్యార్థులు క్రమశిక్షణతో మెలగి ఉన్నత స్థాయికి ఎదగాలని కెవిఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అమరేంద్ర కుమార్ అన్నారు. సోమవారం కళాశాల ఆవరణలో సీనియర్ విద్యార్థులకు వీడ్కోల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ టీనేజ్ సమయంలో విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోటేశ్వరరావు. గిరిధర్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## కమనీయం లింగోద్భవ దర్శనం

చౌడేపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



కీటాహ తంగాః మశకాశ్చ వృక్షాః పతంగాః జలే స్థలేయే నివసంతి జీవాః అంటూ వేద పండితులు స్వామివారిని ఆరాధించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్థానిక మృత్యుంజయేశ్వరాలయంలో విశేష భక్తుల సమక్షం నందు అర్ధరాత్రి 2వ జాము అభిషేకం లింగోద్భవ కార్యక్రమాన్ని కళ్ళకు కట్టినట్లు చూపించారు. అభిషేక ప్రియుడు, ప్రకృతే తానైన శివయ్యకు వివిధ రకాల జలాలు, ఫలాలతో అభిషేకించారు. జాగారణలో వున్న భక్తులు లింగోద్భవ మూర్తిని చూసి తరించారు. అదే విధంగా చిన్నకొండామర్రి విశాలాక్షీ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో ఆలయ నిర్మాణదాత మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అగ్నిగుండ ప్రవేశం భక్తులను ఆకట్టుకొంది. పుదిపట్ల పంచలింగేశ్వరస్వామిని ముత్యాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.

## గంగమ్మ సేవలో తంబళ్ళపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి

బోయకొండ(చౌడేపల్లి), ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మను తంబళ్ళపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి దర్శించుకొన్నారు. అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. ప్రత్యేకించిన మండపంలో వేదాశీర్వాదం,అమ్మవారి చిత్రపటమందించి ఘనంగా సన్మానించారు. వైకాపా నాయకులు లడ్డు రమణ, అనుప్రియ, కరణంవారిపల్లి గిరి, సోనీ, వెంకట్రెడ్డి, డిష్‌సూరీ, ఆలయ అధికార, అర్చక, సిబ్బంది పాల్గొన్నారు.

## వాళీశ్వర స్వామి ఆలయం వద్ద వైద్య శిబిరం

రామసముద్రం పిబ్రవరి 16 ప్రభాతవార్త



మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రం పిహెచ్‌సి డాక్టర్ ప్రత్యూష ఆధ్వర్యంలో ఎంపిడిఓ లతీఫ్ ఖాన్, పంచాయతీ సెక్రటరీ పర్యవేక్షణలో వాళీశ్వర స్వామి ఆలయ సమీపంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. కొండ పైన, కొండదిగువన రెండు యాత్రికుల కోసం వైద్య సేవలు అందుబాటులో ఉంచారు. ఈ శిబిరాన్ని మండల పి హెచ్ సి ఆరోగ్య శాఖ అధికారులు, ఎంపిడిఓ లతీఫ్ ఖాన్, పంచాయతీ సెక్రటరీ సాకమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఎంపిడిఓ వైద్య సిబ్బందితో మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అత్యవసర వైద్య సేవలు సిద్ధంగా ఉంచాలని సిబ్బంది అందరూ సేవాబావంతో వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న ఎంపిడిఓ లతీఫ్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి సాకమ్మ, సిహెచ్ఓ అనిత, మహిళా పోలీస్ మాధురి, ఏఎన్ఎం నసీమ్ తాజ్, దీప, ఆశావర్కర్స్ సరస్వతి, పద్మవతి, దుర్గా మాధవి, ఈఎన్ఏ మసూద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వినతుల విలువ

మదనపల్లెక్రైమ్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త.

మదనపల్లె ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సమస్యల పరిష్కరించాలంటూ పలువురు వినతి పత్రాలు సమర్పించారు. జిల్లా ఎస్పీ, అడిషనల్ ఎస్పీ, మదనపల్లి డిఎస్పీలు అందుబాటులో లేకపోవడంతో ఒకటో పట్టణ సీఐ మహమ్మద్ రఫీ, ట్రాఫిక్ ఎస్ఐ గాయత్రిల ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వారి సమస్యలను పోలీసులకు విన్నవించారు. భూ కబ్జాకు యత్నిస్తున్నారని బాధితులు ఫిర్యాదు చేశారు. మదనపల్లి మండలం, వేంపల్లికి చెందిన బయగారి హేమచంద్రకు వారసత్వంగా సంక్రమించిన ఆస్తిలో అదే ఊరికి చెందిన జయప్ప వర్గీయులు కొనుగోలు చేసామన్న సాకుతో కబ్జాకు యత్నిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమకు అనుకూలంగా ఇంజక్షన్ ఆర్డర్ ఉన్న లెక్క చేయడం లేదని ఫిర్యాదు చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఫిర్యాదు దారులతో మాట్లాడిన సిఐ వారి సమస్యలను విని, అర్జీలపై విచారణ జరిపి, న్యాయం అందించాలని సంబంధిత పోలీసులకు సూచించారు.



## హామీలు అమలు చేయాలని ఆర్టీవో వినతిపత్రం

బద్వేల్ అర్బన్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా నిరుద్యోగ యువతీ యువకులకు నేను అధికారంలోకి వస్తే నెలకు 3,000 నిరుద్యోగ భృతి కల్పిస్తామని హామీ ఇచ్చారు ఆ హామీని అమలు చేయాలని రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించకపోవడం మరోసారి నిరుద్యోగులను మోసం చేయడమేనని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు. సోమవారం బద్వేల్ డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ చంద్రమోహన్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ లెక్క ప్రకారం నిరుద్యోగ భృతి ఇంతకు ఇస్తారా లేకుంటే ఇవ్వరా అనేది కూడా నిరుద్యోగులలో అయోమయం పరిస్థితిలో నెలకొన్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా బడ్జెట్‌లో నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించి ఎన్నికల హామీలలో భాగంగా నిరుద్యోగ భృతి కల్పించాలని కోరుచున్నాము లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగు అందరినీ ఏకం చేసి రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్షులు ఎస్కే మస్తాన్ షరీఫ్ పట్టణ నాయకులు రవికుమార్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల దాహార్తి తీర్చేందుకు విరాళం

లక్కిరెడ్డిపల్లి: ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



రేపు ఎల్లుండి రెండు రోజులపాటు జరిగే అనంతపురం గంగమ్మ జాతరకు విచ్చేయు భక్తులకు మురళి కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత త్రాగునీరు మజ్జిగ పంపిణీ కి రూ.50 వేలు విరాళాన్ని సోమవారం మండల పరిధిలోని అనంతపురం గ్రామంలో వెలిసిన గంగమ్మ ఆలయ ప్రాంగణంలో నేషనల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు శ్రీనివాసరాజు చేతుల మీదుగా అందజేశారు. ప్రతి ఏడాది జర్నలిస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత త్రాగునీరు, మజ్జిగకు 20,000 రూపాయలు, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కు 20,000 రూపాయలు, అమ్మవారి అలంకరణకు 10,000 రూపాయలు అందించారు. అనంతరం జర్నలిస్ట్ ఆధ్వర్యంలో, మానవతా ఆధ్వర్యంలో నేషనల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు శ్రీనివాసరాజును, మురళీ కోచింగ్ యాజమాన్యాన్ని దుషాలువతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మురళీమోహన్ రాజు, వేణుగోపాల్ రాజు, మానవతా మండల అధ్యక్షుడు ఉమాపతి రెడ్డి, చైర్మన్ బాలసుబ్రమణ్యం, శివయ్య, అర్చకులు ఆదిమూలం రామచంద్ర యాదవ్, రెడ్డి శేఖర్ యాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ముగ్గురు కార్మికులకు గాయాలు

మదనపల్లెక్రైమ్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త.

కురబలకోట మండలంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు భవన కార్మికులు గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పెద్ద తిప్ప సముద్రం మండలానికి చెందిన కరీముల్లా (22), అక్బర్ (18), సౌకత్ (22) లు గ్లాస్ వర్క్ కార్మికులుగా జీవనం సాగిస్తున్నారు. సోమవారం ఉదయం వీరు ముగ్గురు పనుల నిమిత్తం మదనపల్లెకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా, మార్గమధ్యంలో కురబలకోట మండలం చెన్నామర్రి మిట్ట వద్దకు చేరుకోగానే, ఎదురుగా వస్తున్న ఒక కారు, బైకును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కరీముల్లా, అక్బర్, సౌకత్ లు గాయాల పాలయ్యారు. వీరిని 108 వాహనం లో చికిత్స నిమిత్తం మదనపల్లె ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కురబలకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్టీసీ కండక్టర్ బైక్ చోరీ

మదనపల్లెక్రైమ్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త.

ఆర్టీసీ కండక్టర్‌కు చెందిన ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. తాలూకా సీఐ కళా వెంకటరమణ తెలిపిన వివరాల ప్రకారం.. చిప్పిలి గ్రామానికి చెందిన జయరామిరెడ్డి ఆర్టీసీ కండక్టర్‌గా పనిచేస్తున్నారు. ఆదివారం రాత్రి తన విధి నిర్వహణ ముగించుకుని ఇంటికి వచ్చిన ఆయన, తన బైకును ఇంటి ముందు ఉంచి నిద్రపోయారు. అర్ధరాత్రి సమయంలో దొంగలు ఆ వాహనాన్ని ఎత్తుకెళ్లారు. సోమవారం ఉదయం నిద్రలేచి చూడగా తన బైక్ కనిపించలేదు. చుట్టుపక్కల వెతికినా ఫలితం లేకపోవడంతో బాధితుడు స్థానిక తాలూకా పోలీసులను ఆశ్రయించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఆ ప్రాంతంలో ఉన్న సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నామని, త్వరలోనే దొంగలను పట్టుకుంటామని సీఐ తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులను తొలగించడం దుర్మార్గం

ఎడ్యుకేషన్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :



రిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో పెద్ద సంఖ్యలో పారిశుద్ధ్య కార్మికులను విధుల నుంచి తొలగించడం దుర్మార్గమని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి మునేయ్య తీవ్రంగా విమర్శించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకున్న కార్మికులతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 10 నుండి 15 సంవత్సరాలుగా నిరంతరంగా సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను కాంట్రాక్టర్లు అకస్మాత్తుగా విధులకు రావద్దని చెప్పడం అన్యాయమన్నారు. అలాగే కార్మికులకు ఎనిమిదో తరగతి అర్హతను నిర్ధారించి విధుల నుంచి తొలగించడం దుర్మార్గమని అన్నారు. ఉపాధి నుంచి తొలగించడం అంటే వారి కుటుంబాల కడుపు కొట్టడమేనని పేర్కొన్నారు. ఈ విధానం ప్రభుత్వానికి మంచిది కాదని హెచ్చరించారు.కార్మికులందరినీ యథావిధిగా కొనసాగించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రిమ్స్‌లో కార్మికుల పక్షాన ఉద్యమం చేస్తున్న కార్మిక సంఘాలకు, కార్మికులకు దళిత హక్కుల పోరాట సమితి సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో జ్ఞాన దీప్తి విద్యార్థుల ప్రతిభ

నందలూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :




ఈనెల 14న విజయవాడలో జరిగిన ప్రతిష్టాత్మక రాష్ట్ర స్థాయి వేదిక్ మాథ్స్ పోటీల్లో నందలూరుకు చెందిన జ్ఞాన దీప్తి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. సుమారు 1200 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలల్లో జ్ఞాన దీప్తి పాఠశాలకు చెందిన సయ్యద్ తేహజీబ్, ఈరి సుమిత్ర వాల్యూం 7 జీనియస్ గా ప్రథమ బహుమతి సాధించారు. వాల్యూం 5 రైజింగ్ స్టార్ గా షేక్ ఫాతిమా జోయ, నాగ కుమారి జాహ్నవి తృతీయ బహుమతి సాధించారు. వాల్యూం 3 గా మార్కాపురం గీత శ్రీ, బొడుగు తేజోవాణి ద్వితీయ బహుమతి సాధించారు. విద్యార్థుల పట్టుదల, ఉపాధ్యాయుల కృషి వల్లే ఈ ఘనత సాధ్యమైందని హర్షం వ్యక్తం చేశారు. ట్రైనర్లుగా నిడిగంటి లక్ష్మమ్మ, ముష్రత్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కసువు వెంకటరమణ పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను పట్టించుకోని అధికారులు

మైదుకూరు,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:

మున్సిపాలిటీ 19వ వార్డులో యాపరా పల్లె గ్రామంలో గత మూడు రోజులగా తాగునీటి సమస్య తలెత్తడంతో పట్టించుకోని అధికారులు. గ్రామంలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేస్తుండగా సంబంధించిన పైప్ లైన్ పగిలిపోవడంతో యాపరా పల్లె, హరిజనవాడ వెంకటాపురం, ప్రజల తాగునీటి కష్టాలు ఏర్పడ్డాయి. గత మూడు రోజులుగా మున్సిపాలిటీ అధికారులకు తెలియజేస్తున్నప్పటికీ పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు.అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకొని తాగునీటి కష్టాలు తీర్చాలని వేడుకుంటున్నారు.



## ఉచిత రేషన్ పంపిణి

బద్వేలు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



పవిత్ర రమజాన్ మాసం పురస్కరించుకుని జమాయితే ఇస్లామ్ మాస్క్ అసోసియేషన్ ఆద్వర్యంలో సోమవారం స్థానిక ఫాతిమా మజీద్ ఆవరణంలో సుమారు 320 మందికి పైగా పేద ముస్లింలకు ఉచిత రేషన్ పంపిణి చేశారు. రేషన్ పంపిణిలో భాగంగా ఒక్కో వ్యక్తికి 23 కిలోల సన్న బియ్యం, ఉప్పు, పప్పు, పిండి, మంచినూనె తదితర వంటసరుకులను అందచేశారు. ఈ సందర్బంగా రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహబూబ్ బాషా మాట్లాడుతు జమాయితే ఇస్లామ్ మాస్క్ ఆద్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం హర్షణీయమన్నారు. భవిష్యత్ లో జమాయితే ఇస్లామ్ మాస్క్ అసోసియేషన్ ఆద్వర్యంలో మరిన్ని సేవాకార్యక్రమాలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో అసోషియేషన్ ఉపాధ్యక్షులు మాబాష,కమిటి సభ్యులు, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు ఓ వరం : ఎమ్మెల్యే

మదనపల్లె, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

సిఎం సహాయనిధి పేదలకు ఓ వరం లాంటిదని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. సోమవారం రూరల్ మండలంలోని పొన్నూటిపాలెం గ్రామ పంచాయితీ పరిధిలో సిఎం సహాయనిధి పథకం కింద లబ్దిదారులకు రూ.2.50లక్షల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పోరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకొన్న నిరుపేదలకు మెరుగైన వైద్యం కోసం సిఎం చంద్రబాబు సహాయనిధి కింది నిదులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జేసిబి వేణు, ఛైర్మెన్ నవీన్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పుంగనూరు రోడ్డులోని నాలుగు రోడ్ల కూడలిలో శ్రీక్రిష్ణ దేవరాయులు 558వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గిరీష్, బిల్డింగ్ అసోసియేషన్ ఛైర్మెన్ రెడ్డిషంషీర్, రాష్ట్ర డైరెక్టర్ రాగినేని రఘుపతినాయుడు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో హజ్‌యాత్రకు వెళ్ళే వారికి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ క్రిష్ణదేవరాయుల జయంతి వేడుకలు

మదనపల్లె, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :


నివాళులర్పిస్తున్న దృశ్యం

పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డు నాలుగురోడ్ల సర్కిల్‌లో సోమవారం శ్రీ క్రిష్ణదేవరాయుల జయంతి వేడుకలు నిర్వహించారు. నిర్వాహకులు వైఎస్.మునిరత్నం, రేగడి ప్రసాద్‌కుమార్ల ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ విచ్చేసి క్రిష్ణదేవరాయుల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి, విజయభారతి సేతు,జనసేనపార్టీ రాయలసీమ కోకన్వినర్ రాందాస్‌చౌదరి, మార్కెట్‌కమిటీ ఛైర్మెన్ జంగాల శివరామ్, బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యదర్శి కోసూరి కిరణ్‌కుమార్‌లు మాట్లాడుతూ శ్రీక్రిష్ణదేవరాయులు దేశంలో అందరికి ఆదర్శవంతులని, చక్కటి పరిపాలన అందించి అందరికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆకుల క్రిష్ణమూర్తి, బోర్‌వెల్‌నాగరాజు, సవరాల క్రిష్ణమూర్తి, బోర్‌వెల్ వెంకటేష్, బోర్‌వెల్ సుధాకర్, జనసేన నాయకులు రాయల్‌గణి, యుగందర్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యం మేరకు మున్సిపల్ ఆస్థిపన్ను వసూళ్ళు

మదనపల్లె, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :



2025-26వ సంవత్సరానికి సంబంధించి మున్సిపల్ ఆస్థిపన్నుల వసూళ్ళు లక్ష్యం మేరకు చేస్తామని కమిషనర్ ప్రమీల తెలిపారు. సోమవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ మదనపల్లె మున్సిపాలిటిలో 27,237 అసెస్మెంట్లు ఉండగా ఆస్థిపన్ను డిమాండ్ రూ.22.10కోట్లుకు గారూ ఇప్పటి వరకు రూ.13.02కోట్లు వసూలుచేయడం జరిగిందన్నారు. మార్చి చివరి లోపల పట్టణంలోని అన్ని వార్డుల్లో మున్సిపల్ రెవెన్యూ సిబ్బంది టీమ్‌లుగా ఏర్పడి ఆస్తిపన్ను వసూళ్ళకు ప్రత్యేక చర్యలు తీసుకొంటామన్నారు. పాత బకాయిల వసూళ్ళకు కూడా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే సచివాలయ ఉద్యోగులు, మున్సిపల్ సిబ్బంది ఆస్థిపన్ను వసూళ్ళకు ప్రతిరోజూ డ్రైవ్ నిర్వహించడం జరుగుతోందన్నారు. వంద శాతం ఆస్థిపన్ను వసూళ్ళకు శాయశక్తులా కృషి చేస్తామన్నారు. పట్టణ ప్రజలు ఆస్థి, నీటిపన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్దికి సహకరించాలన్నారు. పాత బకాయిలు ఉన్న వారు కూడా ఆస్థిపన్ను చెల్లించి అభివృద్దికి సహకరించాలన్నారు.

## ఆదర్శప్రాయుడు శ్రీకృష్ణదేవరాయలు

సిద్ధవటం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :



విజయనగర సామ్రాజ్యాధినేత శ్రీ కృష్ణదేవరాయలు నేటి పాలకులకు ఆదర్శప్రాయుడని టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్, ఏపీ పంచాయతీ రాజ్ చాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య, జిల్లా బలిజ సంఘం అధ్యక్షుడు గోపిశెట్టి నాగరాజు అన్నారు. సోమవారం శ్రీ కృష్ణదేవరాయలు జయంతిని పురస్కరించుకుని కడప నగరంలోని కృష్ణా సర్కిల్ వద్ద 555 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి మహిళా నాయకురాలు మురికిపాటి సునీత తదితరులు పాల్గొన్నారు.

## వేంపల్లి శివాలయంలో భక్తులకు అన్నదానం

మదనపల్లె, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :


అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

మదనపల్లె రూరల్ మండలం వేంపల్లి శివాయంలో సోమవారం శివ భక్తులకు కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి అన్నదానం నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్బంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యుల ఆద్వర్యంలో అన్నదానం చేశారు. తొలుత కుటుంబ సభ్యులతో కలసి ఆయన శివాలయంలో స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మచెరువు మిట్ట సమీపంలోని వెలుగు ప్రత్యేక పాఠశాలలో బుద్దిమాంద్యులకు, వృద్దులకు అన్నదానం చేశారు. ఈ సందర్బంగా వెలుగు స్కూల్ సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మిలు సర్పంచ్‌ను ఘనంగా సన్మానించారు.

## మెగా బీమా సంకల్ప

# 3.0 లక్ష్య సాధనకు కృషి చేయాలి

- కడప పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ రాజేష్

గాలివీడు, ఫిబ్రవరి 16(ప్రభాతవార్త):



మెగా బీమా సంకల్ప 3.0 లక్ష్య సాదనకు కృషి చేయాలని కడప పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ రాజేష్ పేర్కొన్నారు. సోమవారం గాలివీడులోని పోస్టల్ కార్యాలయాన్ని సందర్శించి బీమా సంకల్ప 3.0 కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌కు నిర్దేశించిన పీఎల్ఐ మరియు ఆర్‌పీఎల్ఐ పాలసీల ప్రీమియం లక్ష్యాలను సాధించేందుకు ఈ నెలలో నిర్వహించనున్న మెగా బీమా సంకల్ప 3.0 పోటీలో ప్రతి ఉద్యోగి బాధ్యతగా పాల్గొని కృషి చేయాలని సూచించారు. తపాలా జీవిత బీమా పథకాల ప్రాముఖ్యతను ప్రజలకు విస్తృతంగా తెలియజేసి అధిక ప్రీమియం కలిగిన పాలసీలను సేకరించడం ద్వారా డివిజన్‌ను అత్యుత్తమ స్థాయిలో నిలపాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ పోస్టుమాస్టర్లు ఓబయ్య, దొరస్వామినాయక్, కడప డివిజన్ బీమా డెవలప్‌మెంట్ ఆఫీసర్ మునాఫ్, సిబ్బంది హరినాథ్, కృష్ణనాయక్, మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డిక్సన్-ఎస్ఆర్ఐటీ మధ్య ఎంఓయూ

ప్రొద్దుటూరు క్రైం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



సాయి రాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ఓ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి కడప డిక్సన్ కంపెనీ జనరల్ మేనేజర్ కె.నానాజీల మధ్య సోమవారం ఇండస్ట్రీ రంగంలో ప్రొడక్షన్ క్వాలిటీస్ మరియు ఇన్‌స్ట్రుమెంట్స్ విషయంలో విద్యార్థులకు నాలెడ్జ్‌ను కలిగించే విధంగా ఒక అవగాహన ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ ఎంఓయూ తమ కళాశాల విద్యార్థులకు ఉద్యోగ సాధనలో చాలా ఉపయోగపడుతుందన్నారు. ఎంఓయూ పట్ల ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వరరెడ్డి, డిప్లమో వైస్ ప్రిన్సిపల్ డా.చిన్న సురేష్‌బాబు, హెచ్ఓడీలు, టీపీవో డా.ముస్తఫా హర్షం వ్యక్తం చేశారు.

## ఫ్రూట్ కవర్లతో నాణ్యమైన పండ్ల దిగుబడి.

మైదుకూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



మామిడి పూత, పిందె దశలో సస్యరక్షణ చర్యలు, యాజమాన్య పద్ధతులను పాటిస్తే అధిక దిగుబడులను పొందవచ్చునని మైదుకూరు ఉద్యాన శాఖ అధికారి రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని నంద్యాలంపేట రెవెన్యూభూమి సాగులో ఉన్న మామిడి తోటలను ఆయన పరిశీలించారు. మారిన వాతావరణ పరిస్థితుల కారణంగా మామిడి తోటల్లో చీడపీడలు ఉధృతి పెరిగిందని వాటి నివారణకు అధికంగా రసాయన మందులను పిచికారి చేయాల్సి వస్తుందన్నారు. ఈ సమస్యల నుండి గట్టెక్కెందుకు మ్యాంగో ఫ్రూట్ కవర్స్ ఉపయోగపడతాయన్నారు.మామిడికి ఎకరానికి 6000 కవర్లు అవసరమవుతాయని కాయ పరిమాణం బట్టి ఒక కవరు 1.75 నుండి 2.25 రూపాయల వరకు ఉంటుందన్నారు. సన్న నిమ్మకాయ పరిమాణంలో ఉన్నప్పుడు ఈ కవర్లు తొడగాలన్నారు. ఒకసారి వాడిన కవర్లను రెండు మూడు సీజన్ల వరకు వాడుకోవచ్చు అన్నారు.ఉద్యాన శాఖ 50!! రాయితీ కింద హెక్టారుకు 15 వేల కవర్లకు 15000 రూపాయలు రాయితీ ఇస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నంద్యాలంపేట ఉద్యాన సహాయకులు మధుసూదన్ రెడ్డి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆర్థిక బకాయిల ఊసేది...?

మైదుకూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం 2026 27 ఆర్థిక సంవత్సరము అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక వర్గాలకు ఇవ్వాల్సిన 30 వేల కోట్ల రూపాయల ఆర్థిక బకాయిల ఊసే లేదని ఎస్టియు కడప జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకొండయ్య తెలిపారు. 12 వ పీఆర్సీ మరియు మధ్యంతర భృతి ప్రకటించాల్సిన ఈ సందర్భంలో వాటికి సంబంధించిన ఆర్థిక వ్యయాన్ని బడ్జెట్ లో ప్రస్తావించకపోవడం ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక వర్గాలను వంచించడమేనని పీఆర్సీ, డిఎలు ఉద్యోగ ఉపాధ్యాయుల హక్కని, వాటిని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. బడ్జెట్‌లో పాఠశాల విద్యకు తక్కువ శాతం నిధులు కేటాయించారని, వాస్తవంగా 30 శాతం పైగా నిధులు కేటాయించాలని తెలియజేశారు.వాస్తవానికి భిన్నంగా తక్కువ నిధులు కేటాయించడం వల్ల పాఠశాల విద్య కుంటుపడే ప్రమాదముందని హెచ్చరించారు.కాబట్టి ఎక్కువ నిధులు కేటాయించి బడుగు బలహీనవర్గాల పిల్లలు ఎక్కువగా ఉండే పాఠశాల విద్యను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు.

## ఎ.కృష్ణ మోహన్‌ని కొనసాగించాలి

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 16, ప్రభాత వార్త



పౌర గ్రంథాలయ శాఖ డైరెక్టర్‌గా ఎ.కృష్ణ మోహన్‌ని కొనసాగించాలని రాష్ట్ర గ్రంథాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి నాదెండ్ల బాబ్జి కోరారు. సోమవారం ఆయన ఈ విషయమై మాట్లాడుతూ ప్రస్తుతం ఏ. కృష్ణమోహన్ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్‌గా విధులు నిర్వహిస్తున్నారని, మాతృ శాఖ (బి.సి.వెల్ఫేర్ డిపార్ట్మెంట్) నుండి తిరిగి రమ్మని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ అయినప్పటికి, పౌర గ్రంథాలయ శాఖ అభివృద్ధి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఆయనను కొనసాగించడం అత్యంత అవసరమని ప్రభుత్వాన్ని కోరారు. ఆయన వచ్చిన సంవత్సర కాలంలో బదిలీలు, పదోన్నతులు నియమ నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించడం, పెండింగ్ ఫైళ్ల పరిష్కారంలో వేగం తీసుకురావడం బదిలీలు, పదోన్నతులు నియమ నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని వివరించారు. రాష్ట్ర కేంద్ర గ్రంథాలయ అభివృద్ధి పనుల్లో చురుకైన భాగస్వామ్యం, దీర్ఘకాల ప్రయోజనం దృష్ట్యా ఆయన ప్రారంభించిన పలు సంస్కరణలు పూర్తి స్థాయిలో అమలవ్వడానికి కనీసం మరొక సంవత్సరం సమయం అవసరమని వివరించారు. ఈ దశలో మార్పు జరగడం వల్ల కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు మందగించే అవకాశం ఉందని తెలిపారు. పౌర గ్రంథాలయ శాఖ అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం మరియు ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఏ. కృష్ణ మోహన్ ని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్‌గా కనీసం ఇంకొక సంవత్సరం పాటు కొనసాగించాలని కోరారు.

## వృద్ధురాలికి గాయాలు

మదనపల్లె క్రైమ్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త.

మహాశివరాత్రి పర్వదినాన నిమ్మనపల్లి మండలంలోని గార్ల బురుజు శివాలయంలో విషాదం చోటుచేసుకుంది. ఆలయంలో పనులు నిర్వహిస్తున్న గంగులమ్మ (74) ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదానికి గురై గాయపడింది. మహాశివరాత్రి సందర్భంగా గార్ల బురుజులోని శివాలయంలో భక్తులు పెద్ద ఎత్తున దీపారాధన చేశారు. ఆలయ పనిచేస్తున్న గంగులమ్మ, భక్తులు వెలిగించిన దీపాలను క్రమ పద్ధతిలో సర్దుతుండగా, ఆమె చీరకు ప్రమాదవశాత్తు నిప్పంటుకుంది. ఈ ప్రమాదంలో గంగులమ్మకు గాయాలయ్యాయి. గమనించిన భక్తులు వెంటనే స్పందించి మంటలను ఆర్పివేశారు. గాయపడిన గంగులమ్మను వెంటనే చికిత్స నిమిత్తం మదనపల్లి ఆసుపత్రికి తరలించారు.

# శంభో...శివ శంభో... కన్నుల పండగగా తవళంలో శివజాతర


అన్నదానం చేస్తున్న చినబాబు


బ్రహ్మరథం


తవళం శివాలయంలో జనసమోహం


శివాలయంలో క్యూలో భక్తాదులు

**నిమ్మనపల్లె, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లా నిమ్మనపల్లె మండలం తవళం అటవీప్రాంతంలో గల శ్రీ యోగ నేలమల్లేశ్వరస్వామి ఆలయంలో శివజాతర సందర్భంగా సోమవారం శివనామస్మరణలతో మారు మ్రోగింది. జిల్లాలో పలు ప్రాంతాల నుంచి భక్తాదు లు లక్షల సంఖ్యలో రావడంతో జనసమోహంతో శివాలయం కిటకిటలాడింది. ట్రాక్టర్ల ద్వారా చాందీని బండ్లు వందల సంఖ్యలో రాగా ఆ దేవాలయ అర్చ కులు నూతనంగా సొంత నిధులతో తయారు చేయించిన బ్రహ్మరథం దేవాల యం చుట్టు తిరిగింది. ఆ దేవాలయ ధర్మకర్త సిఎం రెడ్డప్పరెడ్డి, సర్పంచ్ రెడ్డ ప్పల ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో భోజన ఏర్పాట్లు జరిగాయి. ఎస్ఐ రామ క్రిష్ణ తమ సిబ్బందిత భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మదనపల్లె, నిమ్మ నపల్లె నుంచి ఆర్టీసి బస్సులు నడవడంతో పాటు వివిధ రకాల వాహనాలు, ఆటోలు నడిచాయి. ప్రముఖులు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, రాష్ట్ర తెలుగుయు వత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, మాజీ ఎమ్మెల్యే శోభమ్మ, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ సాగర్‌రెడ్డి సతీమణి, టౌన్‌బ్యాంకు ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్, రా జంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు సుధాకర్‌రావు, బాహుదా అధ్యక్షులు దేవేంద్రరెడ్డి, మండల పార్టీ అ ధ్యక్షులు రాజన్న, మాజీ ఎంపిపి పారిజాత మల్లికార్జున, మాజీ జడ్పీటిసి వసంత మునిరత్నం, మాజీ సర్పంచ్‌లు రమణ, రఫి పాల్గొనగా కాబోయే ఛైర్మెన్ మేష రెడ్డిమోహన్, ఈఓ మంజుల, శ్రమ ప్రశంసనీయం, ఆది, సోమ వారాల్లో అర్చకులు నరసింహ, రెడ్డప్ప, శంకర్ స్వాములు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం

**తంబళ్లపల్లె ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :**



మల్లయ్య కొండలో ఆదివారం ఉదయం సుప్రభాత సేవ అనంత రం ప్రత్యేక పూజలు, పుష్పాలం కరణ అనంతరం భక్తులకు దర్శ నమిచ్చి పూజలు అందుకు న్నాడు. రాత్రి మల్లికార్జున స్వామి కి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యా లు సమర్పించి అనంతరం స్వా మివారి సింహ వాహనంపై అశేష ప్రజానీకం తో ఊరేగింపు కార్యక్రమం ఆల య మాడవీధుల్లో మల్లయ్య దారుల దమరుకుల వైద్యం, మంగళ వాయిద్యా లు, శివమాల భక్తులు, చెక్కభజనలు, కోలాటాలు, శివనామ స్మరణల మధ్య వైభవంగా నిర్వహించారు. అనంతరం కళ్యాణ కట్ట వద్ద స్వామివారి కల్యాణో త్సవ కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకులు సాంప్రదాయ బద్ధంగా మంత్రో చ్చారణల మధ్య అశేష జనవాహిని వీక్షిస్తుండగా కన్నుల పండుగగా ఈవో ము ని రాజా ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి భక్తాదులు చది వింపులు కార్యక్రమం జరిగింది. ఈ కళ్యాణోత్సవ కార్యక్రమంలో దంపతులు, వేలాదిగా భక్తజన సందోహం పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్‌చే మామిడి కవర్లు పంపిణి

**మదనపల్లె, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**

ఉద్యానవనశాఖ అధికారిణి ఎస్ఎస్‌వి. సుభాషిణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి న కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ శివనారాయణశర్మ సోమవారం మా మిడి కవర్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా జేసి మాట్లాడుతూ జిల్లాలో 5.5 కోట్లు మామిడి కవర్లు ఉద్యానశాఖ ఆధ్వర్యంలో పంపిణీకి సిద్ధం చేశారన్నారు. జిల్లాలో 37వేల హెక్టార్లలో మామిడిసాగు అవుతోందన్నారు. అందులో అధిక భాగం తినడానికి అనువైన రకాలైన బెనీషా, రసాలు, ఇమాంపసందు, మల్లిక, కాదర్ రకాలు సాగులో ఉన్నాయన్నారు. వీటిలో అధిక ఆధాయలు పొందాలం టే కవర్లు తప్పనిసరి అన్నారు. కాయ చిన్నగా ఉన్నప్పుడు కవర్లు తొలగడం వల్ల కాయపై చీడపురుగు పడదు అన్నారు. ఒకొక్క కవరు ధర రూ.2లు ప్రభు త్వం రూ.50శాతం సబ్సిడీ అందిస్తుందన్నారు. రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాల ద్వారా, ఉద్యానఅధికారులను సంప్రదించి కవర్లు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్‌రావు, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, అధికారులు పాల్గొన్నారు.


కవర్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

## ఆధారాలతో కూడిన సమస్యలను విన్నవించండి

### జిల్లా సంయుక్త కలెక్టర్ శివనారాయణశర్మ


సమస్యలను విన్నవిస్తున్న దృశ్యం

**మదనపల్లె, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :**

ప్రజలు ప్రజాసమస్యలను విన్నవించేటప్పుడు ఆధారాలతో కూడిన సమస్య లను విన్నవించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ శివనారాయణశర్మ తెలిపారు. సో మవారం మదనపల్లె జిల్లా కలెక్టరేట్‌లో ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ప్ర జల నుంచి సమస్యలను అర్జీల రూపంలో జిల్లా సంయుక్త కలెక్టర్, జిల్లా రెవె న్యూ అధికారి మదుసూదన్‌రావు, సబ్‌కలెక్టర్ చల్లా కళ్యాణి, ఏడి సర్వేయర్ భరత్‌కుమార్‌తో కలసి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని మదనపల్లె, తం బళ్ళపల్లె, పీలేరు, పుంగనూరు, రాయచోటి నియోజకవర్గాల్లోని మండలాలకు చెందిన ప్రజలు వివిధ ప్రజాసమస్యలపై అధికారులకు విన్నవించారు. ఎక్కు వుగా భూ సమస్యలు, ప్రజాసంక్షేమ పథకాలు, రోడ్లు, తాగునీటి వసతిలపై ప్రజలు పిజిఆర్ఎస్‌లో విన్నవించడం జరిగింది. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు విన్నవించిన సమస్యలను సమస్యను బట్టి గడువులో పుల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అర్హులుగా ఉండి సంక్షేమ పథకాలు మంజూరు కాకపోయిన వారికి కూడా విచారించి తగు చర్య లు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రధానంగా ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రతిస మస్యను, ప్రజలు నుంచి వచ్చే పీడ్‌బ్యాక్‌ను ప్రభుత్వ సీరియస్‌గా పరిశీలిస్తుం దని అధికారులు అందరూ ప్రజలు విన్నవించిన సమస్యలను 100శాతం పరి ష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్‌లో ప్రజలు 191 సమస్యలను అర్జీల రూపంలో విన్నవించారు.

## మార్కెట్ యార్డు స్థలం కోసం ఆర్డీవోకు వినతి

**పీలేరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**



పీలేరు మార్కెట్ కమి టీ పరిధిలో కేవీపల్లె మా ర్కెట్ యార్డు స్థలాన్ని అధికారికంగా మార్కెట్ యార్డుకు కేటాయించాల ని కోరుతూ ఏఎంసీ ఛైర్మ న్ పురం రామ్మూర్తి, డైరె క్టర్లు కిషోర్నాయుడ, రవి ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. సోమవా రం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ఎ. శ్రీనివాసను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవీపల్లెలో సర్వే నెంబరు 580లో 3.36 ఎకరాలు, సర్వే నెంబరు 581లో 1.36 ఎకరాలు. సర్వే నెం బరు 583/2లో 1.57 ఎకరాలు గతంలో మార్కెట్యార్డుకు కేటాయించినట్లు వివరించారు. ఆ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా పూర్తి స్థాయిలో మార్కెట్ యార్డుకు కేటాయించాలని కోరారు. సోమవారం పీజీఆర్ఎస్ మొత్తం భూ సమ స్యలకు సంబంధించి 14 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో సురేష్ కుమార్ పాల్గొన్నారు.

## నిత్యపూజస్వామి హుండీ లెక్కింపు

**సిద్దవటం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**



మండలం వంతాటిపల్లి గ్రామపం చాయతీ లంకమల్ల అభయఅరణ్య లో వెలసిన శ్రీ నిత్యపూజస్వామి మ హాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా భ క్తులు వేసిన కానుకలు హుండీ లె క్కింపు చేపట్టగా 14,96,077 రూ ఆదాయం వచ్చిందని ఆలయ నిర్వ హణధికారి ఎ. శ్రీధర్ తెలిపారు మ హాశివరాత్రి ఉత్సవాల భాగంగా శు క్ర, శని, ఆది, మూడు రోజులు పా టు భక్తులు వేసిన కానుకలు సోమవారం హుండీ లెక్కింపు నిత్యపూజకోనలో చేపట్టామని అన్ని శాఖల అధికారులు పోలీస్ అధికారుల సహకారంతో బ్రహ్మో త్సవాలు వైభవంగా జరిగాయని ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపా రు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్ యాదవ్ సిఎఫ్ఓ, కిరణ్ కుమార్‌రెడ్డి, ఏఆర్ పోలీసులు, సిద్ధ వటం పోలీసులు ఆలయ సిబ్బంది చంద్ర అర్చకులు సుబ్రమణ్యశర్మ వంతా టిపల్లె ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## నమ్మకం కోసమే ఎన్‌క్యూఎఎస్ ఉద్దేశ్యం


పరిశీలించిన ఢిల్లీ బృందం

**చౌడేపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచి, మెరుగైన ఆరోగ్య సేవలందించడమే జాతీయ నాణ్యతా ప్రమాణాలు(ఎన్‌క్యూఎఎస్) ముఖ్య ఉద్దే శ్యమని కార్యక్రమాధికారి డాక్టర్ నిరంజన్ అన్నారు. మండలంలోని పం చాయతీ కేంద్రం చారాలలో గల విలేజ్‌క్లినిక్‌లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎన్‌క్యూఎఎస్ బృందం(ఢిల్లీ) పర్యవేక్షించింది. ఆసుపత్రిలో రోగులకు మౌళిక సదుపాయాలు, భద్రత, సేవల్లో నాణ్యత వంటివి పరిశీలించారు. భా రత ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. సేవలందిస్తున్న ప్రతి రికార్డును క్షుణ్ణంగా పరిశీలించారు. అ దే విధంగా వైద్య విధానాలపై రోగులను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం కార్యక్రమం యొక్క ఉద్దేశాలను వివరించారు. మండల వైద్యాధికారిణి మోనా, సమూహ ప్రతినిధులు డాక్టర్ సస్వతి, డాక్టర్ సాధనాసింగ్, ఎంఎల్‌పిహెచ్ఓ నీరజ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వీరభద్రస్వామి తిరుణాల



**ములకలచెరువు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

మండలంలోని సోంపాలెం సమీపంలో ఉన్న బత్తినీవారిపల్లెలో సోమవారం వీరభద్ర స్వామి తిరుణాల ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయంగా మహా శివరాత్రి పండుగ మరుసటి రోజు ఈ గ్రామంలో వీరభద్ర స్వామి గొడుగు ఊరే గింపు నిర్వహిస్తారు. ఈ ఊరేగింపులో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు మొక్కలు తీర్చుకున్నారు. వా ల్మీకులు నిర్వహించిన కత్తిసాము ఆకట్టుకుంది. ఈ తిరణాలను చూసేందుకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. రాత్రి వేళలో స్వామివారి ఊరేగిం పు నిర్వహించారు.

## నేత్రపర్వంగా శ్రీవారి కల్యాణ మహోత్సవం

### కల్యాణ వస్త్రాలు సమర్పించిన పుల్లయ్య కుటుంబీకులు

**బద్వేల్ అర్బన్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :**

బద్వేల్ పట్టణంలోని నెల్లూరు రోడ్డులో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం దేవాదాయ శాఖ జిల్లా అ సిస్టెంట్ కమిషనర్ మల్లికార్జునరావు, ఈవో రామలింగారెడ్డి, మరియు కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు రమేష్ శర్మ స్వామి వారికి తెల్లవా రుజాము నుండి వివిధ రకాల ప్రత్యేక పూజలను అంగరంగ వైభవంగా నిర్వ హించారు, అనంతరం శ్రవణా నక్షత్రం సందర్భంగా ట్రిబుల్ ఆర్ కంపెనీ యం.డి రామణ బోయిన మురళి యాదవ్ కుటుంబీకులు రామణ బోయిన పుల్లయ్య సతీమణి కృష్ణమ్మ సహాయ సహకారాలతో శ్రీవారి కల్యాణ మహో త్సవం కార్యక్రమాన్ని ప్రత్యేక బ్యాండ్ మేళ తాళాలతో వైభవంగా నిర్వహిం చారు, స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పట్టణ పరిసర ప్రాంత భక్తాదులం దరూ పాల్గొని స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించారు, ప్రతి నెల స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నటువంటి రామనుబోయిన పుల్లయ్య కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ సభ్యులు, ఈవో రామలింగారెడ్డి స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అం దజేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు అందరికీ ఆలయ కమిటీ సభ్య లు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు.



### వైభవంగా భ్రమరాంబిక

## మల్లికార్జునస్వామి కల్యాణోత్సవం



**కలికిరి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**

మండలంలోని గుట్టపాలెం పంచాయతీ కె.బర్నేపల్లి పూలకొండలో వెలసిన భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. మ హాశివరాత్రిని పురస్కరించుకొని మండలంలోని అన్ని శివాలయాలలో అంగరం గ వైభవంగా స్వామి వారికి అభిషేకాలు కల్యాణోత్సవాలు నిర్వహించారు. ము ఖ్యంగా కలికిరి పట్టణంలో గల శ్రీ ప్రసన్న ఎపార్వతీ సమేత సోమేశ్వరస్వామి ఆలయం, గుట్టపాలెం పంచాయతీ కె.బర్నేపల్లి వద్ద గల పూలకొండలో వెలసి న శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయం, మేడికురినత కస్పాలో అగస్తీ శ్వర ఆలయాలలో శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆలయాలను విద్యుత్తు దీపాలతో అలంకరించి ఆదివారం రాత్రి జాగా రం నిర్వహించి శ్రీ ప్రసన్న పార్వతీ సమేత సోమేశ్వర స్వామి ఆలయంలో మ రియు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయాలలో కల్యాణోత్సవం ఘ నంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా మంగళహారతి తీర్థప్రసా దాలు అందించారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే బహుదా నది ఒడ్డున వెలసిన అగస్తీశ్వర దేవాలయంలో రుద్రాభిషేకం నిర్వహించి భక్తు లకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పరమేశ్వరుడి ఆశీర్వాదాలు పొందారు.

## గంగమ్మ జాతరలో ఏర్పాట్లు పూర్తి

### నేటి నుంచి గంగమ్మ జాతర

**లక్కిరెడ్డిపల్లి: ఫిబ్రవరి 16 ప్రభాత వార్త**

మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లి జాతర నేటి నుంచి ప్రారంభం కానుంది. జాతర ప్రాంగణమంతా విద్యుత్ అలంకరణలతో ముస్తాబైంది. దేవాలయ శాఖ వారు అమ్మవారి దర్శనం కోసం ఉచిత దర్శనం, 10 రూపాయలు, 100 రూపాయలు, 300 రూపాయలు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా విఐపి పాసులు ఈ ఏడాది పూర్తిగా రద్దు చేశారు. మహిళల కోసం ప్రత్యేక స్థానపు గదులు మరుగుదొడ్లు ఏర్పాటు చేశా రు. జాతర ప్రాంగణమంతా రోడ్డుకు 10 మీటర్ల దూరంలో వ్యాపారస్తులను ఏర్పాటు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు అందుబాటులో విద్యుత్ శాఖ అధికారులు అందుబాటులో ఉండా లని దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. అయితే ఇప్పటికే జాగ్రత్త ప్రాంగణమంతా వ్యాపారస్తులు చేరుకున్నారు. అమ్మవారిని ప్రత్యేక అలంకరణతో ఈ ఏడాది భక్తులకు దర్శనమిస్తుంది భక్తులకు ఎలాంటి అవాం ఛనీయ సంఘటన జరగకుండా ఎస్పీ ధీరజ్ కునిబిల్లి ఆధ్వర్యంలో 500 పైగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. సిఐ కృష్ణరాజు నాయక్, ఎస్ఐ గోల్కొం డ శోభ ప్రతిరోజు ఏర్పాట్లను పరిశీలించారు. ఇప్పటికే వైద్య అధికారులు శానిటేషన్ సిబ్బంది జాతరకు చేరుకున్నారు.

## శ్రీ కృష్ణ దేవరాయలు జయంతి వేడుకలు



**వేంపల్లె:ఫిబ్రవరి16(ప్రభాత వార్త)**

తెలుగు సాహిత్యం, కళల పురోగతికి ప్రతీకగా నిలిచిన శ్రీ కృష్ణ దేవరాయల 556వ జయంతి వేడుకలు డా.దాసరి రవిశంకర్ అధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ దేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లా డుతూ శ్రీ కృష్ణ దేవరాయల సాహిత్యం మన సంస్కృతికి ప్రతీక. ఆయన కృషిని యువత తరాల వరకు కొనసాగించాలి అని అన్నారు. శ్రీకృష్ణదేవరా యలు ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సేవలు చేశారు. దేవాలయాలు, చెరు వులు, గోపురాలు నిర్మించడమే కాక, బడుగు వర్గాల హితమే ఆయన ముఖ్య ఉద్దేశ్యం. ఆయన గొప్పతనాన్ని ఎప్పటికీ మర్చిపోకూడదు అన్నారు. ఈ కార్య క్రమంలో కాపు నాయకులు మధుసూదన్, సుదర్శన్, లక్ష్మీ నారాయణ తదిత రులు పాల్గొన్నారు.

### కార్యకర్తల సంక్షేమం కోసం

## ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా

### ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



**పులివెందుల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**

కార్యకర్తల సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వైయస్సార్ కడప జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవా రం పులివెందుల పట్టణంలోని స్థానిక జగన్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహిం చిన ప్రజా దర్బార్‌లో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకువ చ్చారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న వైసీపీ సీనియర్ నాయకుడు, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఈశ్వరయ్య నివాసానికి వెళ్లి ఆయ నను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు. అనంతరం శ్రీకృష్ణదేవరాయల జయంతి పురస్కరించుకుని స్థానిక బలిజ సంఘం నాయకులతో కలిసి పట్టణంలో ఉన్న శ్రీకృష్ణదేవరాయలు వి గ్రహానికి పూలమాల వేసి ఎంపీ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరా యలు తెలుగు జాతి గర్వకారణమని ఆయన కాలం లో తెలుగు భాష అభివృద్ధికి ఎన్నో చర్యలు తీసుకున్నారని స్వయంగా రచన లు కూడా చేసి తెలుగు భాష లెస్స అని ప్రపంచం కొనియాడే లాగా చేసిన గొప్ప పరిపాలనాధ్యక్షుడని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మామిడి తోపులో అగ్ని ప్రమాదం

**రామసముద్రం ఫిబ్రవరి 16ప్రభాత వార్త**

పుంగనూరు అగ్నిమాపక కేంద్ర పరిధిలో రామసముద్రం మండలం, మినికి గ్రామం వద్ద ఎం. నజీర్ భాషకు చెందిన మామిడి తోటకు ఉన్న కంచ అగ్ని ప్రమాదానికి గురి అయినది. సమాచారం అందుకున్న పుంగనూరు అగ్నిమాపక సిబ్బంది ప్రమాద స్థలమునకు వెళ్లి సెల్ఫ్ ట్యాంక్ నీటితో మంటలను అదుపు చేసారు. ఈ మామిడి తోపులో సుమారు 50 ఎకరాలలో ఉండగా తోట చివ రన అగ్ని ప్రమాదం జరిగింది. తోట మొదటన అగ్ని ప్రమాదం జరిగి ఉంటే భారీ నష్టం ఉండేదని ఫైర్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎన్.సుబ్బరాజు తెలిపారు.

## స్వర్ణమంజరి అవార్డు అందుకున్న విద్యార్థులు



**యర్రగుంట్ల ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని తిప్పలూరు గ్రామంలో ఉన్న శ్రీ సాయి చరణ్ టాలెంట్ హై స్కూల్ నందు చదువుతున్న విద్యార్థులు అక్షర, అంజలి , తేజస్విని, రా ధిక స్వర్ణ మంజరి అవార్డులు అందుకున్నట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ మో హన్ రెడ్డి సోమవారం తెలియజేశారు. హైదరాబాదులో జరిగిన శ్రీ వాగ్దేవి సం గీత కళా నృత్య సంస్కృతి సమస్త బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన ముఖ్య కళాశాల బృందంలో ప్రతిభ కనబరిచి స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి వా రి ముఖ్య పుష్పాంజలి డాన్స్ కాంపిటేషన్ ఆధ్వర్యంలో ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఆ నాల్గరు విద్యార్థులకు స్వర్ణ మంజరి అవార్డు కు ఎంపికైన ట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ మోహన్‌రెడ్డి తెలియజేశారు. అంతేకాకుండా ఈ కళాశాల పాఠశాల చదువుతున్న విద్యార్థులు చదువుతోపాటు వివిధ నృత్య సాంస్కృత కాంపిటేషన్ పోటీలలో ప్రత్యేక ఘనపరిచి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందుతున్నారని ఆయన తెలియజేశారు. పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనప రిచిన విధానాన్ని చూసి పాఠశాల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

## వైభవంగా శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి ఊరేగింపు





**పీలేరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**

మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి వారి ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం రాత్రి జాగారం చేసిన భక్తులతో కిటకిటలాడింది. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకు లు విరూపాక్షం కుమారస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అ ర్చనలు నిర్వహించారు. గురువారం ఉదయం శ్రీకాశీవిశ్వేశ్వరసామి ఆలయం నుంచి శివపార్వతులను పట్టణంలో అంగరంగ వైభవంగా ఊరేగించారు. అనం తరం జెడ్పీటీసీ ఎ.టి. రత్నశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఎ.టి. సుజాత ఆధ్వంలో త్రిశూలాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లారు. పీలేరు శివారు ప్రాంతం శ్రీచెన్నకేశవ స్వామి ఆలయ సమీపంలో వేదపండితులు మంత్రోచ్చరణ సదుమ త్రిశూల స్నానం నిర్వహించారు. అలాగే మండలంలోని దొడ్డిపల్లి పంచాయతీ శివరామ పురంలో వెలసిన శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయంలో మహాశివ రాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు పీలేరు శివారు ప్రాంతం శ్రీచెన్నకేశవ స్వామి ఆలయ సమీపంలో వేదపండితులు మంత్రోచ్చరణ నడుమ త్రిశూల స్నానం నిర్వహించారు. అలాగే మండలంలోని దొడ్డిపల్లి పంచాయతీ శివరామ పురంలో వెలసిన శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయంలో మహాశివ రాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

### పులకించిన ఝురి ఉత్సవం

మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని శ్రీమద్గుండాల మల్లేశ్వర స్వామి ఆలయంలో ఝురి ఉత్సవం సోమవారం వైభవంగా జరిగింది. రాత్రం తా శివనామస్మరణతో జాగారం చేసిన భక్తులు సోమవారం ఉదయం ఝురి స్నానంతో స్వామివారిని దర్శించుకున్నారు. దేవరెద్దులు. నాజ్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆలయ పరిసర ప్రాంతాలలో పలువురు అన్నదాన సంత ర్పణ కార్యక్రమాలు నిర్వహించి స్వామి దర్శనానికి వచ్చిన వారందరికీ ఉచితం తగా భోజన సౌకర్యం. కల్పించారు. ఝురి ఉత్సవంలో భాగంగా ప్రత్యేక పూ జలు, అర్చనలు చేశారు. భక్తులందరికి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## డప్పు వాయిద్యాల నడుమ అమ్మవారి ఊరేగింపు

**లక్కిరెడ్డిపల్లి: ఫిబ్రవరి 16 ప్రభాత వార్త**



లక్కిరెడ్డిపల్లె మండలంలోని అనంతపురం గ్రామం, గొల్లపల్లెలోని గంగమ్మ తల్లికి ఆదిమూలం వంశీయులు గంగన్న కుటుంబ సభ్యులు చంద్ర రెడ్డి శేఖర్ గ్రామస్తులు అమ్మవారికి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అమ్మవారిని ఏడాదంతా దాగిరి (బుట్ట)లో వుంచి మూసివేస్తారు. ప్రతి ఏడాది మహాశివరాత్రి నెలకు ముందు పార్వేట అమా వాస్య రోజున దాగిరి(బుట్ట)లో వుంచి బోర్లించిన అమ్మవారిని అదే రోజున భక్తులకు దర్శనమిచ్చే వి ధంగా ఏర్పాటు చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అప్పటి నుండి జాతరకు ముందు మహాశివరాత్రి రోజున అమ్మవారికి శుద్ధ జలంతో శుద్ధి చేసి అలంకరించి గ్రా మంలో ఊరేగిస్తారు. గురువారం అమ్మవారిఊరేగింపు డప్పు వాయిద్యాల మధ్య, బాణా సంచా పేలుస్తూ గంగమ్మ ఆలయంలోకి తీసుకెళ్లారు. వివిధ దేవుళ్ల వేషధారణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయించడంతో భక్తులను ఆకర్షింప జేశాయి ఆలయంలోకి ప్రవేశించగానే దిబ్బం ఎత్తి పూజా కార్యక్రమాలు నిర్వ హించి ఆలయంలోకి తీసుకెళ్తారు గొల్లపల్లె గంగమ్మ తల్లి ఆలయంలోకి ప్రవేశం చగానే జాతర ప్రారంభానికి సూచన ప్రాయంగా భక్తులు చెప్పుకుంటుం టారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సోది వెంకటేశ్వర యాదవ్ , పూజారులు చం ద్ర రెడ్డి శేఖర్ రాఘవ బోస్ గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను స్వీకరించిన తహసిల్దార్

**దువ్వూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**

సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను తాసిల్దార్ సంజీవరెడ్డి స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాలయాపన చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బారెడ్డి, ఏఈలు శివకుమార్, సుబ్రహ్మణ్యం, ఏపీ ఓ లక్ష్మీనారాయణ తది తరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయలు జయంతి

**బద్వేలు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**

బద్వేలు బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయలు 555వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య నాయకత్వంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, తెలుగు సామ్రాజ్యాన్ని వెలుగొందించిన మహానుభావుడు శ్రీకృష్ణదేవరా యల స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ అనుమతితో బలిజ కుటుంబాల సహకారంతో బద్వేల్లో శ్రీకృష్ణదేవరాయల విగ్ర హాన్ని ప్రతిష్ఠించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యక్షుడు సురేంద్రతో పాటు జనసేన సీనియర్ నాయకుడు తుడిమెల్ల మురళీ కృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ చిన్ని సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు కొంకుల రాంబాబు, 16వ వార్డు ఇన్‌చార్జి లకిడి విజయభాస్కర్, దద్దం నాగార్జున, బాల నరసింహులు, అడ్వకేట్ మువ్వ నర్సింహులు, వాయు లేటి శ్రీను, సింగంశెట్టి సుధీర్, పందుగాయల శీను, గాదాం శెట్టి రమణ, గోగు రామయ్య, గాజుల వంశీ, ఆవుల శ్రీను, సింగంశెట్టి రమణ తదితరులు పా ల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

